PRGI NO: TGTEL/25/A2356

# మేకార్తి దినపత్రిక

జర్నలిస్టులకు ఆహ్వానం
నూతనంగా ప్రారంభించిన
మేకార్తి దినపత్రిక పత్రికలో
అన్ని జిల్లాలలో స్టాఫర్లుగా,మండలాల్లో విలేకర్లుగా పనిచేయుటకు
జర్నలిస్టులు కావలెను
సంప్రదించాల్సిన నెంబర్స్
9014726022,6302041083

ఆదివారం 29-03-2026 | పేజీలు : 6 | వెల రు : 4/- | సంపుటి : 1 సంచిక : 205 | WWW.MEKARTHI DINAPATRIKA.COM


# ప్రధాని మోదీ, నేను
# చేతల మనుషులం: ట్రంప్

- ప్రధాని మోదీని, తనను తానూ "చేతల మనుషులు" గా ట్రంప్ అభివర్ణించారు.
- మాటల కంటే పనులకే తాము ప్రాధాన్యత ఇస్తామని ఆయన పేర్కొన్నారు.
- భారత్-అమెరికా మధ్య సంబంధాలు భవిష్యత్తులో మరింత బలోపేతం అవుతాయని ట్రంప్ ధీమా వ్యక్తం చేశారు.
- ఇటీవల జరిగిన ఫోన్ కాల్‌లో ఇరువురు నేతలు పశ్చిమాసియాలోని యుద్ధ వాతావరణంపై చర్చించారు.
- ముఖ్యంగా ప్రపంచ వాణిజ్యానికి కీలకమైన హర్మూజ్ జలసంధి తెరిచి ఉంచడంపై దృష్టి సారించారు.

2లో..



## ప్రమాదంలో సబ్‌సీ కేబుళ్లు..
## ఇంటర్నెట్ సేవలపై కేంద్రం ఆరా..!



2లో..

## పోలవరం జిల్లాలో మూడు పశువులను చంపిన పెద్దపులి



దేవీపట్నం: పోలవరం జిల్లాలో పెద్దపులి హడలెత్తిస్తోంది. దేవీపట్నం మండలం కొత్తవీధి వద్ద పశువులపై దాడి చేసింది. మూడు గేదె దూడలను పులి చంపేసింది. ఘటనాస్థలాన్ని అటవీ, పశు సంవర్ధక శాఖ అధికారులు పరిశీలించారు. సమీపంలోనే గిరిజన బాలుర ఆశ్రమ పాఠశాల ఉండటంతో సిబ్బందిని అప్రమత్తం చేశారు. మునినిమిల్లి పరిసర గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారుల సూచించారు.

## మరిన్ని ఎస్-400లు కొనుగోలు చేయనున్న భారత్..!



ఆపరేషన్ సిందూర్‌లో గగనతల రక్షణ వ్యవస్థ ఎస్-400 (ఎ-400) సత్తా చాటిన విషయం తెలిసిందే. దీంతో వీటిని మరిన్ని కొనుగోలు చేసేందుకు భారత్ సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. ఈమేరకు నేడు రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అధ్యక్షతన జరిగే సమావేశంలో కీలక ప్రతిపాదనలను సమీక్షించి, పలు పెద్ద ప్రాజెక్టులకు క్లియరెన్స్ ఇచ్చే అవకాశం ఉంది. వీటిలో ఐదు ఎస్-400 క్షిపణి వ్యవస్థలతో పాటు..

2లో..

## సవాళ్ల సమయంలోనే నాయకత్వ పటిమ బయటపడుతుంది:



2లో

అమరావతి: పెట్రోల్, డీజిల్‌పై ఎక్సైజ్ సుంకం తగ్గింపును ఏపీ స్వాగతిస్తోందని సీఎం చంద్రబాబు అన్నారు. సవాళ్ల సమయంలో నాయకత్వ పటిమ బయటపడుతుందన్నారు. క్లిష్టపరిస్థితుల్లో దేశానికి స్థిరత్వం కల్పిస్తున్న మోదీ నేతృత్వం దేశానికి ఓ వరమన్నారు. " అనేక దేశాలు ఇంధన ధరల భారం ప్రజలపై మోపుతున్నాయి. భారత్ మాత్రం ప్రజా ప్రయోజనాలు దృష్టిలో పెట్టుకొని చర్యలు తీసుకుంటోంది. ఇది ఎన్డీయే ప్రభుత్వ ప్రజా ప్రాధాన్యానికి నిదర్శనం" అని చంద్రబాబు అన్నారు.

## ఇక తెలంగాణ ఆడబిడ్డ పార్టీ

25న పార్టీ పేరును,జెండాను, ఎజెండాను ప్రకటిస్తా
మేడ్చెల్ మునీరాబద్ వేదికగా పార్టీని వెల్లడిస్తా
శ్రీరామనవమి రోజు కాబట్టి ప్రకటన చేస్తున్నా
తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత ప్రకటన



2లో

తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత కీలక ప్రకటన చేశారు. ఏప్రిల్ 25న ఉదయం 10గంటలకు నూతన రాజకీయ పార్టీ స్థాపించబోతున్నట్లు వెల్లడించారు. మేడ్చల్ జిల్లా మునీరాబాద్‌లోని అధ్వయ కన్వెన్షన్‌లో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి పార్టీ ప్రకటన చేయబోతున్నట్లు చెప్పారు. అదే రోజు పార్టీ పేరు, జెండాను ప్రకటిస్తామన్నారు. శ్రీరామనవమి మంచి రోజు కాబట్టి ఇవాళ ప్రకటన చేస్తున్నట్లు చెప్పారు.

# కమనీయం.. సీతారామ కళ్యాణం

మిథిలా మండపంలో కన్నుల పడువగా కళ్యాణోత్వసం
పట్టు వస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు సమర్పించిన సిఎం దంపతులు
రామనామంతో మార్మోగిన భద్రాద్రి..భారీగా హాజరైన ప్రజలు
పలవురు మంత్రులు, ప్రముఖుల రాక




శ్రీరామ నవమి సందర్భంగా భద్రాచలంలో శ్రీసీతారాముల కల్యాణోత్సవం కన్నులపండువగా కొనసాగింది. వేదపండితుల మంత్రోచ్చారణలతో రఘురాముడి కళ్యాణం రమణీయంగా సాగింది. రాములవారిని, సీతమ్మను మిథిలా మండపంలో వేంచేసి కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు. సీతారాముల కళ్యాణాన్ని తిలకించేందుకు తెలుగు రాష్ట్రాల నుంచి పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చారు. దీంతో భద్రాచలం వీధులు రామనామ స్మరణతో మార్మోగాయి. తెలంగాణ ప్రభుత్వం తరపున స్వామి వారికి సీఎం రేవంత్‌రెడ్డి, గీత దంపతులు పట్టువస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు సమర్పించారు. ఈ కల్యాణోత్సవంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, కొండా సురేఖ, అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు. అంతకుముందు భద్రాచలం ఆలయ అభివృద్ధి పనులకు సీఎం రేవంత్ భూమిపూజ చేశారు. తొలి విడతలో రూ.351 కోట్లతో చేపట్టే పనులకు ఆయన శంకుస్థాపన చేశారు.

2లో

# రామనవమి వేళ
## అద్భుత దృశ్యం..
# అయోధ్యరాముడికి 'సూర్యతిలకం'

- శాస్త్రీయ పరిజ్ఞానం: బెంగళూరులోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఆస్ట్రోఫిజిక్స్ మరియు CBRI శాస్త్రవేత్తలు అత్యంత ఖచ్చితత్వంతో ఈ వ్యవస్థను రూపొందించారు.
- ఆప్టికల్ మెకానిజం: గర్భగుడిలోకి నేరుగా సూర్యకాంతి ప్రసరించదు కాబట్టి, ఆలయ పైభాగం నుండి అద్దాలు మరియు కటకాల (ూవఅంవం) ద్వారా కాంతిని మళ్లించి, సరిగ్గా బాలరాముడి నుదుటిపై కేంద్రీకరించేలా చేశారు.



2లో

## శోభాయాత్రకు 3వేల మందితో బందోబస్తు: సీపీ సజ్జనార్



2లో

## వైజాగ్ స్టీల్ ప్రైవేటీకరణ చేసే పరిస్థితులు తలెత్తవు: శ్రీనివాస వర్మ



2లో

# సంపాదకీయం

## ఆధునిక రాజ్యం, అనాది నాగరికతల యుద్ధం

ఇబ్న్ ఖల్దూన్, ముకద్దిమా (14వ శతాబ్దం)

2026, ఫిబ్రవరి 28 ఉదయం.. అమెరికా, ఇజ్రాయెల్ కలిసి ఇరాన్‌పై భారీ వైమానిక దాడులు చేశాయి. 12 గంటల్లో ఇరాన్‌లోని క్షిపణి కేంద్రాలు, అణుకేంద్రాలు, సైనిక స్థావరాలపై 900 సార్లు బాంబుల వర్షం కురిసింది. ఇరాన్ అత్యున్నత నాయకుడు అలీ ఖమేనీ కుటుంబంతో సహా ప్రాణాలు కోల్పోయారు. ఈ యుద్ధం రెండుమూడు రోజుల్లో ముగిసిపోతుందని అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ ప్రకటించారు.

పాతిక రోజుల తర్వాత.. హోర్ముజ్ జలసంధి ఇంకా తెరుచుకోలేదు. ప్రపంచ ఆర్థిక వ్యవస్థ ప్రమాదం అంచున నిలబడింది. 1970లలో వచ్చిన రెండు చమురు సంక్షోభాల కంటే ప్రస్తుత పరిస్థితి దారుణంగా ఉందని అంతర్జాతీయ ఇంధన సంస్థ ప్రకటించింది. ఇరాన్ నౌకాదళం నాశనమైనా, నాయకులు హతమైనా, అణుకేంద్రాలపై మూడుసార్లు దాడులు జరిగినా.. ఆ దేశం ఇంకా పాలన సాగిస్తోంది, పోరాడుతోంది. ఇప్పటికీ అంతర్జాతీయ చర్చల్లో తన నిబంధనలనే విధిస్తోంది.

మార్చి 22న ట్రంప్-- '48 గంటల్లోగా హోర్ముజ్ జలసంధిని తెరవకపోతే, ఇరాన్‌లోని పవర్ ప్లాంట్లను నాశనం చేస్తాం' అని తన 'ట్రూత్ సోషల్' వేదికగా ఒక వార్నింగ్ ఇచ్చారు. దీనికి ఇరాన్-- 'పర్షియన్ గల్ఫ్ మొత్తం మందుపాతరలతో నింపేస్తామని, చమురు కేంద్రాలన్నింటినీ ధ్వంసం చేస్తామ'ని గట్టిగా బదులిచ్చింది. తను ఇచ్చిన గడువు ముగియడానికి మరో 12 గంటలు ఉందనగా.. అమెరికా, ఇరాన్ మధ్య 'చాలా మంచి, ఉపయోగకరమైన చర్చలు జరిగాయని', అందుకే దాడులను ఐదురోజులు వాయిదా వేస్తున్నానని ట్రంప్ ప్రకటించారు. ఒక మహాసామ్రాజ్యం క్షిపణులను ప్రయోగించింది. ఒక పురాతన నాగరికత ఆ దాష్టీకాన్ని తట్టుకొని నిలబడింది. ఇది ఏడువేల ఏళ్ల చరిత్ర వర్సెస్ రెండువందల ఏళ్ల అధికారం!

ఇరాన్ పీఠభూమిలో 7,000 ఏళ్ల నుంచే మానవ ఆవాసం ఉంది. క్రీస్తుపూర్వం 3200 నాటికే అక్కడ ఒక గొప్ప నాగరికత విలసిల్లింది. క్రీస్తుపూర్వం 6వ శతాబ్దంలో 'సైరస్ ది గ్రేట్' పాలనలో పర్షియన్ సామ్రాజ్యం ప్రపంచంలోనే అతిపెద్ద శక్తిగా ఎదిగింది. గ్రీస్, ఈజిప్ట్, టర్కీ, ఇరాక్ నుంచి మన పక్కనే ఉన్న పాకిస్థాన్ వరకు అది విస్తరించింది. క్రీస్తుపూర్వం 539లో, యుద్ధం లేకుండానే బాబిలోన్‌ను సైరస్ జయించారు. అక్కడి ప్రజలే కోట తలుపులు తెరిచి ఆయనకు స్వాగతం పలికారు. ఆ సమయంలో సైరస్ తన ఆజ్ఞను ఒక స్తూపంపై రాయించారు. ప్రస్తుతం బ్రిటిష్ మ్యూజియంలో ఉన్న ఆ స్తూపాన్ని, 1971లో ఐక్యరాజ్యసమితి ప్రపంచంలోనే మొదటి మానవ హక్కుల ప్రకటనగా గుర్తించింది. ఆ సైరస్ స్తూపం ప్రకారం.. ఆయన బానిసలందరికీ విముక్తిని, మతస్వేచ్ఛను, సమానత్వాన్ని ప్రసాదించారు. హీబ్రూ బైబిల్‌లో యూదుడు కాని వ్యక్తిని 'మెస్సయ్య' (దేవునిచే ఎన్నుకోబడినవాడు) అని పిలిచారంటే అది కేవలం సైరస్‌ను మాత్రమే.

సైరస్ చక్రవర్తి మానవ హక్కుల పత్రాన్ని ప్రకటించిన 2,315 ఏళ్ల తర్వాత (1776లో) పుట్టిన అమెరికా.. ఇప్పుడు అదే నాగరికతను గగనతలం నుంచి నామరూపాలు లేకుండా చేయాలని చూస్తోంది. సైరస్ పత్రం వెలువడిన 2,487 ఏళ్ల తర్వాత (1948లో) ఏర్పడిన ఇజ్రాయెల్.. తన భద్రత పేరుతో ఆ నాగరికతను లొంగదీసుకోవాలని ప్రయత్నిస్తోంది. పాతికరోజుల పాటు సాగిన ఈ వైమానిక దాడులు ఇరాన్ సుదీర్ఘచరిత్రలో ఒక చేదు అధ్యాయం మాత్రమే. కానీ, అమెరికాకు మాత్రం ఇలాంటి యుద్ధం ఊహకందని విషయం.

క్రీస్తుపూర్వం 330లో అలెగ్జాండర్ 'పెర్సెపోలిస్' నగరాన్ని తగులబెట్టాడు. 13వ శతాబ్దంలో మంగోలులు ఇరాన్ నగరాలపై విరుచుకుపడి, కొన్ని ప్రాంతాల్లో ముప్పావు వంతు జనాభాను ఊచకోత కోశారు. ఇక 1953లో బ్రిటన్ కుట్ర పన్ని, ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికైన ప్రధాని మొహమ్మద్ మొసాద్దెగ్‌ను గద్దె దించింది. 1980లో అమెరికా అందించిన ఆయుధాలతో ఇరాక్.. ఇరాన్‌పై ఎనిమిదేళ్ల పాటు సాగించిన యుద్ధంలో లక్షలాది మంది ఇరానీయులు బలయ్యారు. అయినా సరే, ఇరాన్ ఇంకా ఉంది. పర్షియా ఎప్పుడూ ఇక్కడే ఉంది.

ఇప్పుడు బాంబుల దాడికి గురవుతున్నది అవిసెన్నా (ఇబ్న్ సీనా) వంటి మహనీయుల నాగరికత. ఆయన రాసిన 'కానన్ ఆఫ్ మెడిసిన్' గ్రంథం ఆరు శతాబ్దాల పాటు యూరప్ విశ్వవిద్యాలయాల్లో ప్రధాన వైద్య పాఠ్యపుస్తకంగా ఉండేది. ఇది అల్--బిరూని నాగరికత. ఆయన వెయ్యేళ్ల క్రితమే భూమి చుట్టుకొలతను కేవలం ఒక శాతం తేడాతో కచ్చితంగా లెక్కించారు. యూరప్‌లో పుస్తకాలు తగులబెడుతున్న కాలంలోనే, బీజగణితంలో క్యూబిక్ ఈక్వేషన్స్‌కు పరిష్కారాలు చూపిన ఖయ్యామ్ నాగరికత ఇది. ప్రపంచవ్యాప్తంగా కోట్లాది మంది ఇష్టపడే హాఫీజ్, రూమీల కవిత్వం పుట్టిన గడ్డ ఇది. టెహ్రాన్‌పై బాంబులు పడుతున్నాయంటే, ఆ గొప్ప వారసత్వాన్ని మోస్తున్న నగరంపై పడుతున్నాయని అర్థం. అటువంటి లోతైన వారసత్వం వైమానిక దాడులతో అంతమైపోదు. ఇలాంటి దాడులు ఆ పాత పౌరుషాన్ని మరింతగా తట్టి లేపుతాయి.

ఫిబ్రవరి 28, 2026న మొదటి 'టోమాహాక్' క్షిపణి ప్రయోగించడానికి ముందే, ఇరాన్ దాదాపు అర్ధ శతాబ్దకాలంగా మనుగడకోసం పోరాడుతూనే ఉంది. అమెరికా మొదటిసారిగా 1979 నవంబర్‌లో ఇరాన్‌పై ఆంక్షలు విధించింది. అమెరికా అధ్యక్షులు మారారు తప్ప ఇరాన్‌పై ఆంక్షలు ఎప్పుడూ తొలగలేదు, పైగా పెరుగుతూనే వచ్చాయి. అవి ఇరాన్‌ను మరింతగా రాటుదేల్చాయి. ఇరాన్ విడిభాగాలను దిగుమతి చేసుకోలేకపోయింది కాబట్టి, వాటిని సొంతంగా తయారు చేయడం నేర్చుకుంది. పాశ్చాత్య సాంకేతికత దొరకలేదు కాబట్టి, దాన్ని 'రివర్స్--ఇంజనీరింగ్' చేసింది. అత్యాధునిక ఆయుధాలను కొనలేకపోయింది కాబట్టి, తక్కువ ఖర్చుతో, భారీ స్థాయిలో వినూత్న ఆయుధాలను అభివృద్ధి చేసింది. అమెరికా విధించిన కఠినమైన ఆంక్షల నుంచే 'షాహెద్--136' సూసైడ్ డ్రోన్ పుట్టింది. ఒంటరిని చేసిన పరిస్థితుల్లో, అవసరం నేర్పిన తెలివితేటలకు ఈ డ్రోన్ ఒక నిదర్శనం.ఇరాన్‌ను ఆర్థికంగా దెబ్బతీసి, సైనికపరంగా బలహీనపరచాలని అమెరికా యాభై ఏళ్ల పాటు ప్రయత్నించింది. కానీ, ఫలితం మరోలా వచ్చింది. అమెరికా వద్ద ఉన్న 'ఇంటర్సెప్టర్' (క్షిపణి నిరోధక) నిల్వలను ఖాళీ చేసే స్థాయి ఆయుధాన్ని ఇరాన్ తయారు చేసుకుంది. ఆ నిల్వలను తిరిగి నింపే వేగం భూమి మీద ఏ ఫ్యాక్టరీకి కూడా లేదు. అమెరికాకు చెందిన పేట్రియాట్ ఇంటర్‌సెప్టర్ క్షిపణి ఖరీదు సుమారు 4 మిలియన్ డాలర్లు. ఇరాన్‌కు షాహెద్--136 డ్రోన్ తయారీ ఖరీదు 30 వేల డాలర్లు మాత్రమే. లాక్‌హీడ్ మార్టిన్ సంస్థ ఏడాదికి సుమారు 600 పేట్రియాట్ ఇంటర్‌సెప్టర్లను మాత్రమే తయారు చేయగలదు. కానీ ఇరాన్ ఈ యుద్ధం మొదలైన మొదటి వారంలోనే 2,000 కంటే ఎక్కువ డ్రోన్లను ప్రయోగించింది. 2025లో ఇరాన్ మొత్తం రక్షణ బడ్జెట్ సుమారు 23 బిలియన్ డాలర్లు. ఇది అమెరికా రక్షణ బడ్జెట్ 900 బిలియన్ డాలర్లలో కేవలం 2.5 శాతం!హోర్ముజ్ జలసంధి అత్యంత ఇరుకైన చోట 33 కిలోమీటర్ల వెడల్పు మాత్రమే ఉంటుంది. కానీ, దీని ద్వారా ప్రతిరోజూ సుమారు 2.1 కోట్ల బ్యారెళ్ల ముడి చమురు, ద్రవీకృత సహజ వాయువు (ఎల్‌ఎన్‌జీ) రవాణా అవుతాయి. ప్రపంచవ్యాప్తంగా జరిగే ఎల్‌ఎన్‌జీ వ్యాపారంలో నాలుగోవంతు ఇక్కడి నుంచే వెళ్తుంది. ఇప్పుడు ఇరాన్ దీనిని మూసివేసింది. '1970లలో వచ్చిన రెండు చమురు సంక్షోభాలు, ఇటీవలి ఉక్రెయిన్ యుద్ధం వల్ల కలిగిన నష్టాలను కలిపినా.. ప్రస్తుత సంక్షోభం అంతకంటే దారుణంగా ఉంది' అన్నారు అంతర్జాతీయ ఇంధన సంస్థ డైరెక్టర్. ఫిబ్రవరి 28 నుంచి ఇప్పటివరకు తొమ్మిది దేశాల్లోని కనీసం 45 ఇంధన కేంద్రాలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. ఇక, గల్ఫ్ దేశాలన్నీ ఉప్పునీటిని మంచి నీరుగా మార్చే (డీశాలినేషన్) వ్యవస్థలమీద ఆధారపడే జీవిస్తున్నాయి. గల్ఫ్ దేశాలకు అందే తాగు నీటిలో 90శాతం కేవలం 56 భారీ ప్లాంట్ల నుంచే వస్తున్నది. మార్చి 7న, బహ్రెయిన్‌లోని ఒక ప్లాంట్‌పై డ్రోన్ దాడి జరిగింది. గల్ఫ్ నీటి మౌలిక సదుపాయాలపై జరిగిన మొదటి దాడి ఇదే. దీనిపై ఇరాన్ విదేశాంగమంత్రి అబ్బాస్ అరాఘ్చి ఇలా అన్నారు: 'ఇరాన్ మౌలిక సదుపాయాలపై దాడి చేయడం చాలా ప్రమాదకరమైన చర్య, దీని పరిణామాలు తీవ్రంగా ఉంటాయి. ఈ పద్ధతిని మొదలుపెట్టింది అమెరికాయే, ఇరాన్ కాదు.' డీశాలినేషన్ ప్లాంట్లపై దాడులు చేయడం ఇరాన్ సైనిక విధానంలో భాగమైనపక్షంలో అది కచ్చితంగా ఆందోళనకరమైన విషయం, ఎందుకంటే గల్ఫ్ దేశాల వద్ద కేవలం కొన్ని వారాలకు సరిపడా నీటి నిల్వలు మాత్రమే ఉన్నాయి.

ఇరవైఐదు రోజుల తర్వాత కూడా ఇరాన్ ప్రభుత్వం నడుస్తోంది. పాలన సాగిస్తూనే ఉంది. ఒక నాయకుడిని చంపగానే ముక్కలయ్యే పేకమేడ కాదు అది. ఇదొక మాట్రిక్స్. ఎటునుంచైనా తట్టుకోగలిగే ఒక పటిష్ఠ వ్యవస్థ. పాత నాయకుల కంటే అమెరికాపై ఇంకా ఎక్కువ కసి, ద్వేషం ఉన్న రెండోతరం నాయకులు వేదికపైకి వస్తున్నారు. అమెరికాను దెబ్బకొట్టడం కోసం ఎంతటి నష్టానికైనా సిద్ధపడే ప్రమాదకరమైన నాయకత్వం ఇది. ఒక దేశం యొక్క సైనికశక్తి, ఆర్థిక బలాన్ని పాశ్చాత్య దేశాలు అంచనా

## రామనవమి వేళ అద్భుత దృశ్యం.. అయోధ్యరాముడికి 'సూర్యతిలకం'

మొదటిపేజీ తరువాయి

ఉత్తరప్రదేశ్‌లోని అయోధ్య ఆలయం లో శ్రీరామనవమి వేడుకలు అంబరాన్నంటాయి. శ్రీరాముడి విగ్రహ ప్రాణప్రతిష్ఠ జరిగిన తర్వాత వచ్చిన మూడో శ్రీరామ నవమి ఇది. ఈ సందర్భంగా ఆలయంలో అద్భుత దృశ్యం ఆవిష్కృతమైంది. బాలరాముడి నుదిటిపై 'సూర్య తిలకం ' చూసి భక్తులు పరవశించారు. ఈ పండగ వేళ... స్వామి దర్శనం కోసం దేశవిదేశాల నుంచి భక్తులు పోటెత్తారు.

అయోధ్య ఆలయంలో గర్భగుడిలోని బాలరాముడి విగ్రహం నుదుటిపై సూర్యకిరణాలు పడేందుకు మూడో అంతస్తులో ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. పరిమిత సంఖ్యలో పైపులు, కుంభాకార, పుటాకార కటకాలతో ఒక వ్యవస్థను రూపొందించారు. ఆలయ శిఖర భాగంలో సూర్యకాంతి గ్రహించేందుకు ఒక పరికరాన్ని ఏర్పాటుచేశారు. అక్కడినుంచి పైపు లోపలికి కాంతి ప్రసరించి తిలకం వలే కన్పిస్తోంది. బెంగళూరులోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఆస్ట్రోఫిజిక్స్(ఐఐఏ) శాస్త్రవేత్తలు,

పరిశోధకుల సాయంతో కేంద్ర భవన నిర్మాణ పరిశోధన సంస్థ(సీబీఆర్ఐ) శాస్త్రవేత్తలు దీనిని నిర్మించారు.

ప్రతి శ్రీరామనవమి రోజున..

ప్రతి శ్రీరామ నవమి రోజున బాలరాముడి నుదుటిపై ఈ తిలకం దిద్దేలా ఏర్పాట్లు చేశారు. అందుకోసం గడియారంలో ముల్లులు తిరిగేందుకు ఉపయోగించే పరిజ్ఞానం తరహాలో గేర్ టీత్ మెకానిజం వినియోగించారు. సూర్యకాంతిని గ్రహించే పరికరం వద్దే మరో పరికరం ఉంచారు. ఇది కాంతిని గ్రహించే అద్దాన్ని 365 రోజులు స్వల్పంగా కదుపుతూ ఉంటుంది. మళ్లీ శ్రీరామనవమి రోజు వారు అనుకున్న చోటుకు తీసుకొస్తుంది. అంతకుముందే ఏటా శ్రీరామనవమి వచ్చే కాలాన్ని అత్యంత కచ్చితత్వంతో గణించారు.

## మరిన్ని ఎస్-400లు కొనుగోలు చేయనున్న భారత్..!

మొదటిపేజీ తరువాయి

60 మధ్యశ్రేణి రవాణా విమానాలు కూడా ఉన్నాయి. త్రివిధ దళాల్లో ఆయుధ సామర్థ్యాలను మరింత బలోపేతం చేయడానికి ఈ చర్యలు తీసుకుంటున్నట్లు తెలుస్తోంది.

భారత వైమానిక దళం కోసం నాలుగు స్క్వాడ్రన్ల రిమోట్లీ పైలట్ స్ట్రైక్ ఎయిర్‌క్రాఫ్ట్‌లు, 800 కిలోమీటర్ల దూరంలోని లక్ష్యాలను ఛేదించగలిగే బ్రహ్మోస్ సూపర్‌సోనిక్ క్రూయిజ్ క్షిపణులను కొనుగోలు చేయాలన్న ప్రతిపాదనను సమీక్షించనున్నట్లు రక్షణ మంత్రిత్వశాఖకు చెందిన రక్షణ సేకరణ మండలి (డీఏసీ) వెల్లడించింది. ఆధునిక యుద్ధంలో విరివిగా డ్రోన్లు వినియోగిస్తుండడంతో.. భారత పదాతిదళ విభాగాలలో ప్రత్యేక డ్రోన్ రెజిమెంట్లు, ప్రత్యేక క్షిపణి దళాల ఏర్పాటు గురించి కూడా చర్చించనున్నారు

## ప్రధాని మోదీ, నేనూ చేతల మనుషులం: ట్రంప్

మొదటిపేజీ తరువాయి

భారత ప్రధాని నరేంద్రమోదీపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రశంసలు కురిపించారు . మోదీ, తానూ చేతల మనుషులమంటూ వ్యాఖ్యానించారు. అయితే ఈ మాట చాలామందికి వర్తించదన్నారు. భారత్‌తో బంధం రానున్న రోజుల్లో మరింత బలపడుతుందని ఆశాభావం వ్యక్తంచేశారు. ఈ ట్రంప్ మాటలను భారత్‌లోని యూఎస్ ఎంబసీ ఎక్స్ వేదికగా షేర్ చేసింది. పశ్చిమాసియా ఉద్రిక్తతలు ప్రపంచ దేశాలపై ప్రభావం చూపుతోన్న తరుణంలో అమెరికా నుంచి ఈ స్పందన వచ్చింది.ఇదిలాఉంటే.. రెండురోజుల క్రితం మోదీ కి ట్రంప్ ఫోన్ చేసిన సంగతి తెలిసిందే. పశ్చిమాసియాలో కొనసాగుతున్న పరిస్థితులపై ఇరువురు నేతలు చర్చించారు. హర్మ్యూజ్ జలసంధిని తెరిచిఉంచాల్సిన ఆవశ్యకత పైనా చర్చించినట్లు భారత్‌లో అమెరికా రాయబారి సెర్గియో గోర్ 'ఎక్స్' వేదికగా వెల్లడించిన సంగతి తెలిసిందే. ఆ సంభాషణ గురించి మోదీ కూడా స్పందించారు. వీలైనంత త్వరగా ఉద్రిక్తతలను తగ్గించి, శాంతిని పునరుద్ధరించేందుకు భారత్ మద్దతు ఉంటుందని స్పష్టం చేసినట్లు పేర్కొన్నారు.

## శోభాయాత్రకు 3వేల మందితో బందోబస్తు: సీపీ సజ్జనార్

మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్: శ్రీరామ నవమి సందర్భంగా నగరంలోని వివిధ ప్రాంతాల్లో జరుగుతున్న రాములోరి కల్యాణాలు, శోభాయాత్రలకు కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాటు చేసినట్లు హైదరాబాద్ సీపీ సజ్జనార్ తెలిపారు. నల్లకుంటలోని పాత రామాలయంలో ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం సీపీ మాట్లాడారు.

"నగరంలో దాదాపు 339 ప్రాంతాల్లో శ్రీరామ నవమి సందర్భంగా కార్యక్రమాలు జరుగుతున్నాయి. సీతారాంబాగ్ నుంచి హనుమాన్ వ్యాయామశాల వరకు సాగే శోభాయాత్రకు 3వేల మంది పోలీసులతో బందోబస్తు ఏర్పాటు చేశాం. అనుకున్న సమయానికి శోభాయాత్ర పూర్తయ్యే విధంగా చర్యలు తీసుకున్నాం. ఇతర పండుగలకు ప్రజలు సహకరించిన విధంగానే శ్రీరామ నవమి ఉత్సవాలు ప్రశాంతంగా ముగిసేలా అందరూ సహకరించాలి" అని సజ్జనార్ కోరారు.

## ప్రమాదంలో సబ్‌సీ కేబుళ్లు.. ఇంటర్నెట్ సేవలపై కేంద్రం ఆరా..!

పశ్చిమాసియాలో కొనసాగుతోన్న ఉద్రిక్తతల నేపథ్యంలో హర్మ్యూజ్‌లోని కేబుళ్లను ఇరాన్.. ఎర్ర సముద్రంలోని బాబ్ అల్ మందేబ్ జలసంధిలోని సముద్రగర్భ కేబుళ్లను హూతీలు టార్గెట్ చేసే అవకాశం ఉన్నట్లు పలు దేశాలు ఆందోళన వ్యక్తంచేస్తున్నాయి. వీడియో కాల్స్, ఈమెయిల్స్, బ్యాంకింగ్ లావాదేవీలు, ఏఐ సర్వీసులు వంటివి కొనసాగించడానికి ప్రపంచ ఇంటర్నెట్‌కు ఈ కేబుళ్లు అత్యంత కీలకమైనవి. ఈ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం సబ్‌సీ కేబుల్ ఆపరేటర్లు, టెలికాం కంపెనీలకు కీలక ఆదేశాలు జారీ చేసింది.

సముద్ర కేబుళ్లలో అంతరాయం ఏర్పడితే భారత్‌కు కలిగే నష్టాన్ని అంచనా వేసి, అందుకు తగిన ప్రణాళికలు రూపొందించాలని కేంద్ర టెలికాం కంపెనీలను, సముద్రగర్భ కేబుల్ ఆపరేటర్లను కేంద్రం కోరినట్లు అధికారిక వర్గాలు వెల్లడించాయి. ఈ మేరకు డిపార్ట్‌మెంట్ ఆఫ్ టెలికమ్యూనికేషన్స్ పలు కంపెనీల ప్రతినిధులతో సమావేశం అయినట్లు తెలిపాయి. భారత్ నుంచి అమెరికా, యూరప్‌లకు వెళ్లే డేటా ట్రాఫిక్‌లో దాదాపు మూడింట ఒక వంతుకు హర్మ్యూజ్ జలసంధి ఒక కీలక మార్గంగా ఉందని అధికారులు పేర్కొన్నారు. దానిలో కొంత ట్రాఫిక్‌ను సింగపూర్ మీదుగా మళ్లించగలిగినప్పటికీ ఆ సామర్థ్యం పరిమితంగా ఉందన్నారు.

ఇంధన ఆందోళనల వేళ.. 'లాక్‌డౌన్'పై క్లారిటీ ఇచ్చిన కేంద్రం

అంతేకాకుండా దీనికి అయ్యే ఖర్చు కూడా ఎక్కువని తెలిపారు. పసిఫిక్‌ను ప్రత్యామ్నాయ మార్గంగా తీసుకున్నా అది సుదీర్ఘంగా ఉండడం వల్ల డేటా ప్రాసెసింగ్ వేగం నెమ్మదిస్తుందన్నారు. సముద్రగర్భ మౌలిక సదుపాయాల భద్రతను నిర్ధరించడానికి ఇరాన్‌తో దౌత్య చర్చలు జరపాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. దాడుల వల్ల సముద్రంలోని అంతర్నిర్మిత నెట్‌వర్క్ కేబుళ్లు పూర్తిగా ధ్వంసమయ్యే అవకాశం లేదని భారతీయ సమాచార

## ఇక తెలంగాణ ఆడబిడ్డ పార్టీ

మొదటిపేజీ తరువాయి

యువత, మహిళలకు మా పార్టీలో మంచి స్థానం ఉంటుంది. ఇన్నాళ్లూ మగవాళ్లు ఏర్పాటు చేసిన పార్టీలను చూశారు. తెలంగాణ ఆడబిడ్డగా నేను పార్టీ పెడితే ఎలా ఉంటుందో మీరే చూస్తారని అన్నారు. ఈ మేరకు నూతన రాజకీయ పార్టీపై గతకొంతకాలంగా వస్తున్న ఊహాగానాలకు తెరదించుతూ తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత కీలక ప్రకటన చేశారు. ఏప్రిల్ 25న ఉదయం 10 గంటలకు కొత్త పార్టీని స్థాపించనున్నట్లు తెలిపారు. మేడ్చల్‌లోని మునీరాబాద్ వద్ద అద్వయ ఫంక్షన్ హాలులో జెండా ఆవిష్కరణ చేస్తామని ప్రకటించారు. ఆ సమయంలోనే పార్టీ పేరును కూడా ప్రకటించనున్నట్లు తెలిపారు. కార్యకర్తలంతా సమయానికి చేరుకోవాలని, ప్రతి గ్రామం నుంచి తరలి రావాలని కవిత పిలుపునిచ్చారు. జయశంకర్ పేరు పెట్టుకుంటామని చెప్పారు. యువతకు, మహిళలకు ప్రాధాన్యం ఇస్తామని వెల్లడించారు. ఆడబిడ్డల్లో మార్పు తేవడానికి ఒక ఆడబిడ్డగా ఈ పార్టీని పెడుతున్నానని తెలిపారు. బీసీ బిల్లు సాధించడం తమ వల్లనే సాధ్యమవుతుందని అన్నారు. బీసీలు, దళితులు, గిరిజనులు, మైనారిటీలు తరలిరావాలని కవిత పిలుపునిచ్చారు. తెలంగాణ రాజకీయాలను శ్రీరాముడి స్ఫూర్తితో గమనించాలని కవిత అన్నారు. 'నేను నిజామాబాద్ బిడ్డను.. నిజామాబాద్ మట్టి మంచిది.. ఇక్కడ తీసుకునే ఏ నిర్ణయమైనా సక్సెస్ అయింది' అని తెలిపారు. నీళ్లు, నిధులు, నియామకాలు సంపూర్ణంగా సాధించలేకపోయామన్నారు. రోజూ ప్రజల అవస్థలు చూస్తున్నామని కవిత వ్యాఖ్యానించారు. కచ్చితంగా ఒక కొత్త రాజకీయ పార్టీ రావాల్సిన అవసరం ఉందన్నారు. అందరూ మెచ్చేలా ఆ పార్టీ ఉండాలని అభిప్రాయపడ్డారు. సర్వోదయ తెలంగాణ రావాలని కవిత పేర్కొన్నారు. మేము ఎవ్వరికీ బీ పార్టీ కాము. మాది నంబర్ వన్ పార్టీ అవుతుంది. శ్రీరాముడి స్ఫూర్తితో, సిద్ధాంతాలను ఆదర్శంగా తీసుకుని పని చేస్తాం. ఎక్కడి నుంచి పోటీ చేయాలనేది పార్టీలో చర్చించి నిర్ణయం తీసుకుంటాం. 95 శాతం తెలంగాణ ప్రాంతీయ పార్టీగా, ఇంటి పార్టీగా రాబోతోంది. ప్రజా సమస్యలపై వెంటపడి అడగాలి. ఎంపీ అర్వింద్ మతిమరుపు నాయకుడు. రైల్వే ఓవర్ బ్రిడ్జ్‌ల జాప్యానికి నేనే కారణం అన్నారు. ఆయన వచ్చాక ఏం చేస్తున్నారు. అవసరమైతే ఢిల్లీలో లాబీ చేస్తా, గల్లీలో పని చేస్తా' అని కవిత స్పష్టం చేశారు.

## కమనీయం..సీతారామ కళ్యాణం

మొదటిపేజీ తరువాయి

శ్రీరామనవమి సందర్భంగా భద్రాచలంలో శ్రీసీతారాముల కల్యాణోత్సవంఅంగరంగ వైభవంగా జరిగింది. మిథిలా స్టేడియంలోని మండపంలో వేద మంత్రోచ్ఛరణల నడుమ సీతారాముల కల్యాణ మహోత్సవాన్ని నిర్వహించారు. ముందుగా శ్రీసీతారాములను పల్లకిలో ఊరేగింపుగా మండపానికి తీసుకొచ్చారు. శుక్రవారం ఉదయం 10:30 గంటలకు స్వామివారి కల్యాణ ఘట్టం మొదలైంది. అభిజిత్ లగ్నంలో సీతారామయ్యల శిరస్సుపై ఆలయ అర్చకులు జీలకర్ర, బెల్లం పెట్టారు. ఆపై సీతమ్మ మెడలో రామయ్య మాంగళ్యధారణ చేశారు. అనంతరం తలంబ్రాల వేడుక నిర్వహించారు. ఆలయ అర్చకులు ఇతర కార్యక్రమాలను సంప్రదాయబద్ధంగా నిర్వహించారు. భద్రాద్రిలో జరుగుతున్న సీతారామయ్య కల్యాణాన్ని వీక్షించేందుకు తెలుగు రాష్ట్రాల నుంచే కాకుండా వివిధ రాష్ట్రాల నుంచి శ్రీరాముని భక్తులు భారీగా తరలివచ్చారు. శ్రీరామ నామస్మరణతో మిథిలా స్టేడియం ప్రాంగణం మార్మోగింది. సీతారాముల కల్యాణం సందర్భంగా మిథిలా స్టేడియంతో పాటు రామయ్య దేవాలయాన్ని సర్వాంగ సుందరంగా ముస్తాబు చేశారు. భక్తులు భారీగా తరలిరావడంతో.. వారికి ఎటువంటి ఇబ్బంది కలగకుండా దేవస్థానం అధికారులు, సిబ్బంది అన్ని ఏర్పాట్లు చేశారు. లక్షల మంది భక్తులు ఆలయానికి చేరుకుని పెళ్లి వేడుకను కనులవిందుగా తిలకించారు. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి పొంగలేటి సహా పలువురు ప్రముఖులు వేడుకలో పాల్గొన్నారు. శుక్రవారం ఉదయం బేగంపేట విమానాశ్రయం నుంచి కుటుంబసమేతంగా సారపాక హెలిప్యాడ్‌కు చేరుకున్నారు. అనంతరం రోడ్డుమార్గాన భద్రాద్రి రాములవారి ఆలయం వద్దకు వెళ్లారు. రాష్ట్ర ప్రభుత్వం తరఫున స్వామిఅమ్మవార్ల వివాహ మహోత్సవానికి పట్టువస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు సమర్పించారు. ఉదయం 11:35 నుంచి మధ్యాహ్నం 12:25 వరకు మిథిలా స్టేడియంలో జరిగిన శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవంలో పాల్గొన్నారు. అనంతరం సారపాక హెలిప్యాడ్ నుంచి హైదరాబాద్‌కు తిరిగి బయలుదేరారు.

## సవాళ్ల సమయంలోనే నాయకత్వ పటిమ బయటపడుతుంది:

మొదటిపేజీ తరువాయి


ఈ మేరకు ఆయన ఎక్స్‌లో పోస్టు చేశారు.

ఇది ప్రజా సంక్షేమ ప్రభుత్వం: లోకేశ్

పెట్రోల్, డీజిల్‌పై సుంకాలు తగ్గించిన ప్రధానికి ఏపీ మంత్రి నారా లోకేశ్ ధన్యవాదాలు తెలిపారు. ప్రజలపై భారం పడకుండా ప్రధాని తీసుకున్న నిర్ణయం అభినందనీయమన్నారు. ఎక్సైజ్ సుంకం లీటర్ పెట్రోల్‌పై రూ.10, డీజిల్‌పై పూర్తిగా రద్దు చేసినట్లు చెప్పారు. ప్రజా సంక్షేమ ప్రభుత్వమని ఎన్డీయే నిరూపించుకుందని అన్నారు.

## వైజాగ్ స్టీల్ ప్రైవేటీకరణ చేసే పరిస్థితులు తలెత్తవు: శ్రీనివాస వర్మ

మొదటిపేజీ తరువాయి



దిల్లీ: విశాఖపట్నం స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణ, స్టీల్ అథారిటీ ఆఫ్ ఇండియాలో విలీనం చేసే పరిస్థితులు ఉత్పన్నం కావని కేంద్ర ఉక్కుశాఖ సహాయమంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మ స్పష్టం చేశారు. శుక్రవారం రాజ్యసభలో వైకాపా ఎంపీ వైవీసుబ్బారెడ్డి అడిగిన ప్రశ్నకు ఆయన సమాధానం ఇచ్చారు. దేశంలో ప్రభుత్వరంగంలో పనిచేస్తున్న అన్ని స్టీల్‌ప్లాంట్లలో మాదిరిగానే కొన్ని కార్యకలాపాల కోసం కొన్ని ఏజెన్సీల సాయం తీసుకుంటున్నట్లు చెప్పారు. "రాష్ట్రీయ ఇస్పాత్ నిగమ్ లిమిటెడ్ ఆస్తులన్నింటినీ ఆ సంస్థ శాశ్వత ఉద్యోగులే నిర్వహిస్తున్నారు. కొన్ని కార్యకలాపాల కోసం కొన్ని ఏజెన్సీల నుంచి సాయం తీసుకుంటున్నాం. కేంద్ర ప్రభుత్వ రంగంలోని ఇతర స్టీల్‌ప్లాంట్ల తరహాలోనే ఈ చర్యలు ఉన్నాయి" అని చెప్పారు. ఈ నేపథ్యంలో ఇవి దశలవారీగా ప్లాంట్‌ను ప్రైవేటీకరించడం కిందికి రావని పేర్కొన్నారు.

## బస్సు ప్రమాద బాధితులకు మంత్రుల పరామర్శ

ఒంగోలు రిమ్స్‌కు వెళ్లి వారి ఆరోగ్య పరిస్థితిపై ఆరా తీశారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందిస్తామని మంత్రి డీఎస్‌బీవీ స్వామి అన్నారు. క్షతగాత్రుల కుటుంబ సభ్యులతో మాట్లాడామన్నారు. బాధిత కుటుంబాలకు అండగా ఉంటామని మంత్రి గొట్టిపాటి అన్నారు. రాయవరం వద్ద గురువారం ప్రైవేటు ట్రావెల్స్ బస్సు- కంకర టిప్పర్ లారీ ఢీకొన్న ఘటనలో 14 మంది మృతి చెందిన విషయం తెలిసిందే.

# వచ్చే నెల 7వ తేదీన కోడెల పంపిణీ

**- అందుబాటులో 300 కోడెలు**
**- ఉమ్మడి కరీంనగర్, పరిసర జిల్లాల చిన్న, సన్నకారు రైతులు దరఖాస్తు చేసుకోవాలి**
**- కలెక్టర్ గరిమ అగ్రవాల్**

మేకార్తి దినపత్రిక ,మార్చి - 28 రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి

వచ్చే నెల (ఏప్రిల్)7వ తేదీన వేములవాడ పరిధి తిప్పాపూర్ లోని వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానానికి సంబంధించిన తిప్పాపూర్ లోని గోశాలలో కోడెలను పంపిణీ చేయనున్నట్లు కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఒక ప్రకటనలో తెలిపారు. వేములవాడ తిప్పాపూర్ గోశాలలోని మధ్యస్థం నుంచి పెద్దగా ఉన్న 300 కోడెలు మంగళవారం ఉదయం 07.00 గంటలకు పంపిణీ చేయనున్నట్లు పేర్కొన్నారు.రాజన్న సిరిసిల్ల జిల్లాతో పాటు ఉమ్మడి కరీంనగర్ జిల్లా, పరిసర జిల్లాల రైతులు అర్హులని స్పష్టం చేశారు. కోడెల కోసం 1.5 నుంచి 5 ఎకరాల వరకు సాగు భూమి ఉన్న సన్నకారు, చిన్నకారు రైతులు అర్హులని, వారు వెబ్సైట్లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అర్హులైన రైతులు పట్టాదారు పాస్ బుక్, తమ సమీప మండల వ్యవసాయ అధికారి/ ఏఈఓ నుంచి ధ్రువపత్రం, ఆధార్ కార్డ్ మొదలగు సంబంధిత ధ్రువ పత్రాలతో ఈ వెబ్సైట్



https://rajannasircilla.telangana.gov.in/ లో తమ వివరాలు నమోదు చేసుకోవాలని పేర్కొన్నారు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకున్న రైతులు దానికి సంబంధించిన పత్రాలతో వచ్చే నెల (ఏప్రిల్ ) 7వ తేదీన మంగళవారం ఉదయం 07.00 గంటలకు వేములవాడ పరిధిలోని తిప్పాపూర్ గోశాలకు కోడెల కోసం రావాలని తెలిపారు. అర్హులైన రైతులకు మాత్రమే జియో ట్యాగింగ్ కలిగి ఉన్న కోడెలను పంపిణీ చేయనున్నామని కలెక్టర్ స్పష్టం చేశారు. జియో ట్యాగింగ్ ఉన్న కోడెలు, వెబ్సైట్ లో రైతుల వివరాలు నమోదు చేయడంతో జీవాలు పక్కదారి పట్టే అవకాశం ఉండదని, భవిష్యత్తులో వాటి సంరక్షణను పరిశీలించవచ్చని స్పష్టం చేశారు.కోడెలను తీసుకువెళ్లే రైతులు వాటి సంరక్షణ బాధ్యతను సక్రమంగా పక్కాగా చూసుకోవాలని సూచించారు. పక్కదారి పట్టినట్లు తమ దృష్టికి వస్తే కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ గరిమ అగ్రవాల్ హెచ్చరించారు.

# రక్షకులే భక్షకులయ్యారు అందుకే ప్రజలు మిమ్మల్ని అక్కడ కూర్చోబెట్టారు

**- బీఆర్ఎస్ 10 ఏళ్ల పాలనపై అసెంబ్లీలో నిప్పులు చెరిగిన రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**

మేకార్తి దినపత్రిక మార్చు 28 ప్రతినిధి



అసెంబ్లీలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించిన రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ రాఘవ కన్స్ట్రక్షన్ అంశంపై వ్యక్తిగత ద్వేషంతో మాట్లాడటం సరైంది కాదని ఆయన స్పష్టం చేశారు.అసెంబ్లీలో చర్చ జరుగుతున్న సందర్భంలో హరీష్ రావు ఒకే కంపెనీపై పదేపదే ఆరోపణలు చేయడం సభా ప్రమాణాలకు విరుద్ధమని ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు. "ఏదైనా సంస్థ తప్పు చేసి ఉంటే చట్టబద్ధంగా పై అధికారులకు ఫిర్యాదు చేయాలి. కానీ సభను తప్పుదోవ పట్టించే విధంగా వ్యక్తిగత ఆరోపణలు చేయడం సరైంది కాదు" అని ఆయన అన్నారు.రూల్ పొజిషన్ను పాటిస్తూ, ఆధారాలతో మాట్లాడాలని సూచించిన ఆయన, సభలో ఇచ్చిన సమయాన్ని రాజకీయ విమర్శలకు ఉపయోగించడం బాధాకరమని విమర్శించారు. "మీకు అవకాశం ఇచ్చిన ప్రతిసారి రాజకీయ ప్రయోజనాల కోసం మాట్లాడటం సరికాదు. సభా గౌరవాన్ని కాపాడాలి" అని హితవు పలికారు.అదేవిధంగా గతంలో బీఆర్ఎస్ పాలనపై కూడా ఆది శ్రీనివాస్ విమర్శలు గుప్పించారు. "ఆ పదేళ్లలో రక్షకులు భక్షకులయ్యారు కాబట్టే ప్రజలు వారికి గుణపాఠం చెప్పారు. అందుకే మమ్మల్ని ఇక్కడికి తీసుకొచ్చారు" అని పేర్కొన్నారు.ప్రజా ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను అడ్డుకునే ప్రయత్నం జరుగుతోందని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. "మూసి రివర్ ఫ్రంట్ వంటి ప్రాజెక్టులపై కూడా అనవసరంగా అభ్యంతరాలు తెలుపుతున్నారు. క్రీడలను ప్రోత్సహించే సీఎం కప్ వంటి కార్యక్రమాలపై కూడా విమర్శలు చేయడం బాధాకరం" అని అన్నారు.బీఆర్ఎస్ నాయకుల వైఖరిపై తీవ్ర విమర్శలు చేస్తూ, "వారికి డ్రగ్స్ పార్టీలు, క్లబ్ కల్చర్, ఫామ్ హౌస్ రాజకీయాలే ముఖ్యమయ్యాయి. కానీ మా ముఖ్యమంత్రి క్రీడలు, అభివృద్ధి, ప్రజా సంక్షేమం కోసం పనిచేస్తున్నారు" అని ఘాటుగా స్పందించారు.సభలో బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, ప్రజల సమస్యలపై నిర్మాణాత్మక చర్చ జరగాలని ఆది శ్రీనివాస్ పిలుపునిచ్చారు.

# ఓపెన్ పది, ఇంటర్ పరీక్షలపై సమీక్ష

మేకార్తి దినపత్రిక, మార్చి 28 రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి

రాజన్న సిరిసిల్ల జిల్లాలో తేదీ: 20.04.2026 నుండి 27.04.2026 వరకు ఓపెన్ (టాజా) ఇంటర్మీడియట్ మరియు పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు సిరిసిల్లలో (03) సెంటర్లు, వేములవాడలో (02) సెంటర్లలో జరుగనున్నాయి. అలాగే తేదీ: 28.04.2026 నుండి 05.05.2026 వరకు ప్రాక్టికల్ పరీక్షలు (01) సెంటర్ లో జరుగనున్నాయి.పరీక్షల ఏర్పాట్ల కొరకు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు అడిషనల్ కలెక్టర్ (రెవెన్యూ) గడ్డం నగేష్ ఆధ్వర్యంలో సంబంధిత జిల్లా అధికారులతో అడిషనల్ కలెక్టర్ (రెవెన్యూ) ఛాంబర్ లో సమావేశం జరిగింది. ఈ సమావేశంలో విద్యుత్ శాఖ, పోస్టల్ శాఖ, పోలీస్ శాఖ, వైద్య ఆరోగ్య శాఖ, ఆర్టీసీ అధికారులు, జిల్లా



ఇంటర్మీడియట్ విద్యాధికారి, జిల్లా విద్యాధికారి హాజరయ్యారు. ఇట్టి సమావేశంలో అడిషనల్ కలెక్టర్ శ్రీ. జి. నగేష్ సంబంధిత అధికారులకు ఓపెన్ స్కూలు పరీక్షలు ప్రశాంతంగా జరుగుట కొరకు తగు సూచనలు ఇవ్వడం జరిగినదని జిల్లా విద్యాధికారి శ్రీ. డా. బి. జగన్ మోహన్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. సమీక్షలో అదనపు ఎస్పీ చంద్రయ్య, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ మడేలేశ్వర స్వామి సీతాలమ్మ కల్యాణ మహోత్సవం

మేకార్తి దినపత్రిక మార్చి 28 గంభీరావుపేట మండల రిపోర్టర్



రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం మల్లారెడ్డిపేట గ్రామంలో శ్రీ మడేలేశ్వర స్వామి సీతాలమ్మ కల్యాణ మహోత్సవం శనివారం రజక సంఘం ఆధ్వర్యంలో అత్యంత భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణం భక్తులతో కిటకిటలాడింది.ఉదయం నుంచే ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించగా, అనంతరం మంగళ వాయిద్యాల నడుమ అర్చకుల మంత్రోచ్ఛారణల మధ్య సంప్రదాయ పద్ధతుల్లో స్వామి–అమ్మవార్ల కల్యాణం అత్యంత వైభోపేతంగావైభోపేతంగా నిర్వహించారు. కల్యాణ మహోత్సవం అనంతరం అన్నదానం కార్యక్రమాన్ని నిర్వహించి భక్తులకు ప్రసాదం పంపిణీ చేశారు.

## ముస్తాబాద్ లో తెలంగాణ చౌక్ వద్ద బిక్షాటన చేస్తున్న పిల్లలు



మేకార్తి దినపత్రిక, మార్చ్ 28 ముస్తాబాద్

బడికి పోవలసిన పిల్లలు బజార్లో భిక్షాటన చేస్తున్న వైనం. సంబంధిత అధికారులు వీరి పై ప్రత్యేక దృష్టి పెట్టాలని స్థానిక ప్రజలు ప్రశ్నిస్తున్నారు.పిల్లల తల్లిదండ్రులకు అవగాహన కల్పించి బడిలో చేర్పించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు.

## ముగిసిన సర్పంచ్ల శిక్షణ తరగతులు

మేకార్తి దినపత్రిక మార్చి 28 ముస్తాబాద్





గత ఐదు రోజులుగా వేములవాడ ఎంపీడీవో అర్బన్ ఆఫీస్ లో సర్పంచ్లందరికీ శిక్షణ తరగతులు నిర్వహించడం జరిగింది. ఈ శిక్షణ తరగతులలో ముస్తాబాద్ మండల సర్పంచులు పాల్గొన్నారు అధికారులు చెప్పినటువంటి సలహాలు సూచనలు చేయవలసిన పనులు సర్పంచ్ బాధ్యతలు విధులు పంచాయతీరాజ్ చట్టం గురించి అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముస్తాబాద్ మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు చిగురు నరేష్ వివిధ గ్రామాల సర్పంచులు పాల్గొని విజయవంతం చేయడం జరిగింది

## ప్రజా కళాకారుడు జయరాజు ను పరామర్శించిన మంత్రి దామోదర్ రాజనర్సింహ .

మేకార్తి దినపత్రిక మార్చి 28 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.



రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ హైదరాబాదులోని నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న ప్రజా కళాకారుడు జయరాజ్ ని పరామర్శించారు. వారి ఆరోగ్య పరిస్థితిని స్వయంగా అడిగి తెలుసుకున్నారు. మెరుగైన వైద్యాన్ని అందించాల్సిందిగా నిమ్స్ డైరెక్టర్ డాక్టర్ బీరప్ప ని మంత్రి ఆదేశించారు.

## కుట్టు శిక్షణ సద్వినియోగం చేసుకోవాలి

**- స్వయం ఉపాధి పొందుతూ.. ఆర్థికంగా ఎదగాలి**
**- కలెక్టర్ గరిమ అగ్రవాల్**
**- తంగళ్ళపల్లి మండలంలోని టెక్స్టైల్ పార్కులో కుట్టు శిక్షణ, స్కూల్ యూనిఫాం క్లాత్ తయారీ యూనిట్ల పరిశీలన**





మేకార్తి దినపత్రిక, మార్చింది తంగళ్ళపల్లి,

కుట్టు శిక్షణను మహిళలు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ గరిమ అగ్రవాల్ పిలుపునిచ్చారు. చేనేత జౌళి శాఖ ఆధ్వర్యంలో తంగళ్ళపల్లి మండలంలోని టెక్స్టైల్ పార్కులో జిల్లాలోని వివిధ మండలాలకు చెందిన మహిళలకు కుట్టు శిక్షణ కొనసాగుతుండగా, కలెక్టర్ శనివారం పరిశీలించారు. కుట్టు శిక్షణ పొందుతున్న మహిళలతో మాట్లాడారు. ఎక్కడి నుంచి వచ్చారు ఎన్ని రోజులుగా శిక్షణ పొందుతున్నారు శిక్షణలో ఏ ఏ మెలుకువలు అందిస్తున్నారు అనే అంశాలపై కలెక్టర్ ఆరా తీశారు. అనంతరం కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడారు. చేనేత జౌళి శాఖ ఆధ్వర్యంలో అందించే శిక్షణను మహిళలు సద్వినియోగం చేసుకొని స్వయం ఉపాధి పొందాలని సూచించారు. శిక్షణలో అందించిన మెలకువలు యూనిఫాంలు, డ్రెస్సులు, ఇతర క్లాత్ ఉత్పత్తుల తయారీలో వినియోగించాలని పేర్కొన్నారు. ఆర్థికంగా రాణించి మిగతా వారికి ఆదర్శంగా నిలువాలని కలెక్టర్ ఆకాంక్షించారు.టెక్స్టైల్ పార్కులోని పలు యూనిట్లలో ప్రభుత్వ విద్యాలయాల విద్యార్థులకు అందించే స్కూల్ యూనిఫామ్ క్లాత్ మరమగ్గాలపై సిద్ధమవుతుండగా కలెక్టర్ అధికారులతో కలిసి పరిశీలించారు. ఉత్పత్తి ఎప్పటి వరకు పూర్తవుతుంది? ఎప్పటిలోగా సిద్ధం చేసి విద్యార్థులకు అందిస్తారని అధికారుల నుంచి అడిగి తెలుసుకున్నారు. త్వరితగతిన లక్ష్యం పూర్తి చేయాలని, యూనిఫాంలు కుట్టించి విద్యార్థులకు అందించే ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. పరిశీలనలో చేనేత జౌళి శాఖ ఏడీ సంతోష్, తహసీల్దార్ విజయ ప్రకాశ్ రావు, ఎంపీఓ మీర్జా, చేనేత జౌళి శాఖ అధికారి రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆకునూరు గ్రామంలో తైబజార్ వేలం.

**- రూ. 54,500కు దక్కించుకున్న అందె నాని బాబు.**



మేకార్తి దినపత్రిక మార్చి 28 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.

చేర్యాల మండలం ఆకునూరు గ్రామంలో తైబజార్ వేలంపాట షెటర్లు ఎంపిఓ ఆధ్వర్యంలో శనివారం గ్రామ సర్పంచ్ కొమ్ము రవి,పాలకవర్గం అధ్యక్షతన, గ్రామ కార్యదర్శి కరిమొద్దీన్ సమక్షంలో గ్రామపంచాయతీ తైబజార్ ఆకునూరు గ్రామానికి చెందిన అందె నానిబాబు 54,500 రూపాయలకు కైవసం చేసుకున్నారు. గ్రామపంచాయతీ ఆధ్వర్యంలోని గత 20 సంవత్సరాల నుండి ఏ సర్పంచి వేయని 7 శెట్టర్లు ప్రస్తుత గ్రామ సర్పంచ్ వేలం పాట వేసిన ఘనత దక్కించుకున్నారు. 7 సెటర్లకు 3,70500 రావడం జరిగింది. సిద్దిపేట జిల్లాలోని మేజర్ గ్రామపంచాయతీకి వేలం పాట ద్వారా మొత్తం 4,25000 రూపాయలు రావడం జరిగింది. గ్రామ సర్పంచికి ఈ సందర్భంగా ప్రజలు మద్దతు పలికారు. ఈ వేలం పాటలో గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఉద్యమకారుల ఫోరం మండల కమిటీ నియామకం.

మేకార్తి దినపత్రిక మార్చి 28 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ



తెలంగాణ ఉద్యమకారుల ఫోరం కమిటీ చేర్యాల మండల కమిటీ ని నియమించినట్లు ఉద్యమకారుల ఫోరం తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నందగిరి రజినీకాంత్ శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. మండల అధ్యక్షులుగా అంబటి అంజయ్య గౌడ్, ప్రధాన కార్యదర్శిగా అందె అశోక్, ఉపాధ్యక్షులుగా మొహమ్మద్ జహురద్దీన్, సహాయ కార్యదర్శిగా బండోజు భాస్కర్, గౌరవ సలహాదారులుగా 1969 ఉద్యమకారుడు వల్లప్రగడ ఉపేందర్ రావు, అంబటి నర్సయ్య, పర్వతం చంద్రయ్య, బీరెడ్డి ఇన్నారెడ్డి, ఆడెపు సంతోష్ లను ఎన్నిక చేసినట్లు తెలిపారు. తమ నియామకానికి కృషి చేసిన తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

# శిరస్త్రాణం (హెల్మెట్) వాడకం ప్రతి ఒక్కరి భాద్యత.




మేకార్తి దినపత్రిక మార్చి 28
సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.

సిద్దిపేట త్రీ టౌన్ ఇన్స్పెక్టర్ టి. లక్ష్మీబాబు తెల్పిన వివరాల ప్రకారం.తేదీ: 28.03.2026 నాడు సిద్దిపేట త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ లో సిద్దిపేట ఎ.సి.పి యం. రవీందర్ రెడ్డి హాజరు అయి సిద్దిపేట నందు గల మహీంద్రా ట్రాక్టర్ షోరూం, రాయల్ ఎన్ఫీల్డ్ షోరూం వారి సహకారంతో సిద్దిపేట త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ సిబ్బంది అందరికీ హెల్మెట్ లను పంపిణీ చేసినారు రోడ్డు భద్రత వారోత్సవల కార్యక్రమంలో భాగంగా కమిషనర్ ఆఫ్ పోలీస్ సాధన రష్మి పేర్మల్ ఐ.పి.ఎస్ ప్రజలకు మెరుగైన సేవలు అందించడానికి భద్రత దృష్ట్యా ప్రతి పోలీస్ సిబ్బంది భాద్యతగా హెల్మెట్ ధరించలని తెల్పినారు. పోలీస్ సిబ్బంది అందరూ ఆరోగ్యంగా ఉండాలని జిల్లా పోలీస్ సిబ్బందికి ఇటీవల స్పోర్ట్స్ మీట్ ఏర్పాటు చేసినారు. పోలీస్ సిబ్బంది ఎవరు అనారోగ్యనికి గురికాకుండా ఉండాలనే ఉద్దేశ్యంతో ఆరోగ్య కాకి కార్యక్రమంతో అందరికీ రక్త నమూనాలను సేకరించి, డాక్టర్ లను సంప్రదించే కార్యక్రమాలను చేయనున్నారు. ఈ సందర్భంగా సిద్దిపేట ఎ.సి.పి యం. రవీందర్ రెడ్డి మాట్లాడుచు హెల్మెట్ ధారణ ప్రతి ఒక్కరికీ అత్యంత ముఖ్యమని, రోడ్డు ప్రమాదాల్లో ప్రాణనష్టాన్ని గణనీయంగా తగ్గించడంలో హెల్మెట్ కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. అలాగే పోలీస్ సిబ్బంది ముందుగా హెల్మెట్ వినియోగంలో ఆదర్శంగా ఉండాలని, ప్రజలకు అవగాహన కల్పించడంలో ముందుండాలని సూచించారు. రోడ్డు భద్రత నియమాలను కచ్చితంగా పాటించడం ద్వారా ప్రమాదాలను నివారించవచ్చని తెల్పి మహీంద్రా ట్రాక్టర్ షోరూం, రాయల్ ఎన్ఫీల్డ్ షోరూం వారు ఇచ్చిన హెల్మెట్ లను సిబ్బందికి అందించినారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఇన్స్పెక్టర్ టాటా లక్ష్మీ బాబు, ఎస్.ఐ లు చంద్రయ్య, మల్లేశం, సిబ్బంది మరియు షోరూం ప్రతినిధులను అభినందించారు.

# గంభీరావుపేట సహకార సంఘం లో మహాజన సభ

– హాజరైన నాఫ్కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్ రావు




మేకార్తి దినపత్రిక మార్చి 28 గంభీరావుపేట మండల రిపోర్టర్

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో శనివారం రోజు మహాజనసభ నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నాఫ్కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్ రావు హాజరయ్యారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం రైతులకు ఎంతో తోడ్పాటు అందజేస్తుందని, దీనివల్ల అనేక లాభాలు చేకూరుతాయని రైతులు పంట మార్పిడి చేసుకుంటే బాగుంటుందని వరి కాకుండా పామాయిల్ తో పాటు ఇతర పంటలు వేసుకుంటే లాభాలు ఉంటాయని ఆ దిశగా రైతులు ఆలోచన చేయాలని వ్యవసాయానికి పాడి చాలా ముఖ్యమని వరి వేయటం వల్ల కోతుల బెడద తో రైతులు ఇబ్బందులు పడుతున్నారని రైతులకు పంట మార్పిడి వల్ల లాభాలు పొందుతారని సూచించారు ప్రభుత్వాలు కూడా పామాయిల్ లాంటి పెంపకానికి సబ్సిడీలు ఇస్తున్నట్టు తెలిపారు కార్యదర్శి రాజిరెడ్డి మాట్లాడుతూ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం యొక్క లావాదేవీలను చదివి వినిపించారు ఉప సర్పంచ్ కమలాకర్ రెడ్డి మాట్లాడుతూ ఈ సంవత్సరం వ్యవసాయ సంఘం ద్వారా వడ్ల కొనుగోలు చేయాలని తీర్మానం చేయించారు, ఈ కార్యక్రమంలో, వ్యవసాయ సంఘ ఇన్చార్జి, బోనోతు రాములు మాజీఉపాధ్యక్షులు రామాంజనేయులు, మాజీడైరెక్టర్లు, రాజ్వీర్ సంఘ సభ్యులు రైతులు తదితరులు పాల్గొన్నారు

## ఇంటి వద్ద గంజాయి మొక్క సాగు చేస్తున్న అచ్చె లాల్ అనే నిందుతుడు అరెస్ట్, రిమాండ్‌కు తరలింపు.

– సాగు చేస్తున్న గంజాయి మొక్క స్వాధీనం.

మేకార్తి దినపత్రిక, మార్చ్ 28 వేములవాడ



వేములవాడ పట్టణ పరిధిలోని అగ్రహారం గ్రామ శివారులో ఉత్తరప్రదేశ్ రాష్ట్రానికి చెందిన అచ్చే లాల్ అనే వ్యక్తి గంజాయి మొక్కలను అక్రమంగా సాగు చేస్తున్నాడని విశ్వసనీయ సమాచారం అందినది.పై సమాచారంపై వెంటనే స్పందించిన ఎస్సై శ్రీనివాస్ సిబ్బందితో కలిసి సంఘటనా స్థలానికి చేరుకొని, పంచుల సమక్షంలో పంచనామా నిర్వహించి గంజాయి మొక్కలను స్వాధీనం చేసుకున్నారు. అనంతరం నిందితుడిని అదుపులోకి తీసుకుని పోలీస్ స్టేషన్‌కు తరలించారు తదనంతరం కేసు నమోదు చేసి, ఇంచార్జ్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ నిందితుడిని రిమాండ్‌కు తరలించారు.ఈ సందర్భంగా డీఎస్పీ ఏ. శ్రీనివాసులు గంజాయి మొక్కలను స్వాధీనం చేసిన ఎస్సై శ్రీనివాస్, పిసి మహిపాల్, పిసి సంతోష్ మరియు హోంగార్డ్ ఆనంద్‌లను అభినందించారు గంజాయి మొక్కలను సాగు చేయడం, గంజాయి ని రవాణా చేయడం, విక్రయించడం లేదా వినియోగించడం వంటి నేరాలపై కఠిన చర్యలు తీసుకోబడతాయని తెలియజేయబడినది. అలాగే, ఇటువంటి అక్రమ కార్యకలాపాలపై సమాచారం ఉన్నవారు స్థానిక పోలీసులకు లేదా డయల్ 100 ద్వారా సమాచారం అందజేయవచ్చని, వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని ప్రజలకు విజ్ఞప్తి చేయబడినది.

# కుట్టు శిక్షణ సద్వినియోగం చేసుకోవాలి

– స్వయం ఉపాధి పొందుతూ.. ఆర్థికంగా ఎదగాలి
– కలెక్టర్ గరిమ అగ్రవాల్
– తంగళ్ళపల్లి మండలంలోని టెక్స్టైల్ పార్కులో కుట్టు శిక్షణ, స్కూల్ యూనిఫాం క్లాత్ తయారీ యూనిట్ల పరిశీలన




మేకార్తి దినపత్రిక, మార్చ్ంది తంగళ్ళపల్లి,

కుట్టు శిక్షణను మహిళలు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ గరిమ అగ్రవాల్ పిలుపునిచ్చారు. చేనేత జౌళి శాఖ ఆధ్వర్యంలో తంగళ్ళపల్లి మండలంలోని టెక్స్టైల్ పార్కులో జిల్లాలోని వివిధ మండలాలకు చెందిన మహిళలకు కుట్టు శిక్షణ కొనసాగుతుండగా, కలెక్టర్ శనివారం పరిశీలించారు.కుట్టు శిక్షణ పొందుతున్న మహిళలతో మాట్లాడారు. ఎక్కడి నుంచి వచ్చారు ఎన్ని రోజులుగా శిక్షణ పొందుతున్నారు శిక్షణలో ఏ ఏ మెలుకువలు అందిస్తున్నారు అనే అంశాలపై కలెక్టర్ ఆరా తీశారు.అనంతరం కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడారు. చేనేత జౌళి శాఖ ఆధ్వర్యంలో అందించే శిక్షణను మహిళలు సద్వినియోగం చేసుకొని స్వయం ఉపాధి పొందాలని సూచించారు. శిక్షణలో అందించిన మెలకువలు యూనిఫాంలు, డ్రెస్సులు, ఇతర క్లాత్ ఉత్పత్తుల తయారీలో వినియోగించాలని పేర్కొన్నారు. ఆర్థికంగా రాణించి మిగతా వారికి ఆదర్శంగా నిలువాలని కలెక్టర్ ఆకాంక్షించారు. టెక్స్టైల్ పార్కులోని పలు యూనిట్లలో ప్రభుత్వ విద్యాలయాల విద్యార్థులకు అందించే స్కూల్ యూనిఫామ్ క్లాత్ మరమగ్గాలపై సిద్ధమవుతుండగా కలెక్టర్ అధికారులతో కలిసి పరిశీలించారు. ఉత్పత్తి ఎప్పటి వరకు పూర్తవుతుంది? ఎప్పటిలోగా సిద్ధం చేసి విద్యార్థులకు అందిస్తారని అధికారుల నుంచి అడిగి తెలుసుకున్నారు. త్వరితగతిన లక్ష్యం పూర్తి చేయాలని, యూనిఫాంలు కుట్టించి విద్యార్థులకు అందించే ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. పరిశీలనలో చేనేత జౌళి శాఖ ఏడీ సంతోష్, తహసీల్దార్ విజయ ప్రకాశ్ రావు, ఎంపీఓ మీర్జా, చేనేత జౌళి శాఖ అధికారి రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# పెనుబల్లి మండలంలో ఒంటిపూట బడులు సమయపాలన పెంచడం సమంజసం కాదు ఎస్ఎఫ్ఐ

మేకార్తి దినపత్రిక,




ఖమ్మం జిల్లా పెనుబల్లి మండలం స్థానిక ప్రభుత్వ పాఠశాలలకు వేసవిలో ఇచ్చే ఒంటిపూట బడుల సమయపాలనను పెంచడానికి భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) ఖండించింది శుక్రవారం పెనుబల్లి కేంద్రంగా నిర్వహించిన సమావేశంలో జిల్లా కార్యదర్శి తుడుం ప్రవీణ్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా కేవలం పెనుబల్లి మండలంలోని విద్యార్థులకు ఒంటిపూట బడుల సమయపాలన పెంచడం సరైనది కాదని ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్న సమయంలో అలాగే దగ్గరలో ఉన్నటువంటి సింగరేణి బొగ్గు గనుల నుండి వచ్చే వేడి వలన గాని ఈ వేసవిలో వచ్చే వడగల్పుల వలన విద్యార్థులకు నష్టం కలుగుతుంది కనుక రాష్ట్రంలో ఏ విధంగా అయితే నిర్వహిస్తున్నారో అదేవిధంగా పెనుబల్లి మండలం లో కూడా వంటి పూట బడుల సమయపాలన నిర్వహించాలని వెంటనే దీనిపై విద్యాశాఖ ఉన్నతఅధికారులు స్పందించాలని కోరారు ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు వంకాయల రాజు ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు బెజవాడ సాయి శేషు సత్తుపల్లి డివిజన్ అధ్యక్షులు భూక్య బాలాజీ నాయక్ డివిజన్ నాయకులు తురక అన్వేష్ ఎర్రబడి ప్రవీణ్ కుమార్ మెచ్చు కార్తీక్ తదితరులు పాల్గొన్నారు

## సాయి నగర్ కాలనీలో వీధిదీపాలు లేక రోడ్లు కనిపించడం లేదని కాలనీవాసులు

– తీవ్ర ఆగ్రహం అసంతృప్తిని వ్యక్తం చేస్తున్న నగరవాసులు

మేకార్తి దినపత్రిక,



నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట మున్సిపల్ కేంద్రంలో రెండో వార్డులో ఏళ్ల తరబడి సమస్యలు పరిష్కారం కావడం లేదని కాలనీవాసులు జీవరా ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గత రెండు రోజులుగా కారని మొత్తం పరిశీలించగా తనచోట్ల వీధి దీపాలు వెలగడం లేదని దీనివల్ల రాత్రి వేళల్లో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సమస్యల పరిష్కారం కోసం అధికారులతో మాట్లాడి పనులు చేయిస్తుంటే కాలనీ ప్రజా ప్రతినిధులు, నాయకులు మధ్యలో వచ్చి ఫోటోలు దిగి వెళ్లడం తప్ప నిజాయితీగా ఎవరు పని చేయడం లేదని ప్రజలు విమర్శిస్తున్నారు. కాలనీలోని మట్టి రోడ్డుపై పిచ్చి మొక్కలు పెరిగిపోయి గారి కనిపించకుండా పోతుందని ఆ మార్గంలో నడవడానికి కూడా వీలు లేకుండా రోడ్లు హీనంగా తయారయ్యాయని, అధికారులకు ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకోవడం లేదని తెలిపారు. మున్సిపాలిటీ అధికారులు నల్ల పన్ను మరియు ఇంటి పన్ను క్రమం తప్పకుండా కట్టించుకుంటున్నారు కానీ అభివృద్ధిలో మాత్రం శూన్యమని నిరసిస్తున్నారు. అధికారులు ఇప్పటికైనా స్పందించి సమస్యలను పరిష్కరించాలని కాలనీ ప్రజలు తెలిపారు.

## అచ్చంపేట పట్టణంలో గ్యాస్ కొరతతో కట్టెల పొయ్యి పై వంటకాలు

– డొమెస్టిక్ సిలిండర్లను స్వాధీనం చేసుకున్న రెవెన్యూ అధికారులు



మేకార్తి దినపత్రిక,

నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట పట్టణ కేంద్రంలో గ్యాస్ కొరత వల్ల కట్టెల పొయ్యి పై వంటకాలు చేయడం ప్రారంభించారు. అమెరికా మరియు ఇరాన్ ల మధ్య యుద్ధం కారణంగా గ్యాస్ కొరత వల్ల వ్యాపార సముదాయాలు మరియు వ్యాపారులు హోటల్లో కట్టెల పొయ్యి పైన వంటకాలు చేస్తూ జీవనాన్ని కొనసాగిస్తున్నారు. ఇవాళ మండల రెవెన్యూ అధికారులు హోటల్లు వ్యాపార సముదాయాలపై ఆకస్మిక దాడులు నిర్వహించి డొమెస్టిక్ సిలిండర్లను స్వాధీనం చేసుకొని యజమానులపై చర్యలకు ఉపక్రమించారు. దీంతో గ్యాస్ సిలిండర్ లేక హోటల్లో మరియు టిఫిన్ సెంటర్లలో కట్టెల పొయ్యి ఆధారమైంది. కట్టెల పొయ్యి మీద వంటలు చేయడం చూసిన స్థానికులు పాతకాలంలో కట్టెల పొయ్యిపై వండిన వంటకాలు ఎంతో రుచికరంగా ఉండేవని పాత జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు.

## సాయి నగర్ కాలనీలో సిలిండర్ పేలి గుడిసె దగ్ధం

– కాలంలో చేరుకొని మంటలను అదుపు చేసిన అగ్ని మాపక సిబ్బంది

మేకార్తి దినపత్రిక,



నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట పట్టణ కేంద్రంలోని సాయి నగర్ కాలనీలో శ్రీరామనవమి పండుగ పూట సిలిండర్ పేలిన ఘటన చోటుచేసుకుంది. సాయి నగర్ లో ఎం. రాములు నివాసం ఉంటున్నటువంటి గుడిసెలో శుక్రవారం మధ్యాహ్నం సిలిండర్ పేలి ప్రమాదం జరిగింది. ఈ ఘటనలో గుడిసె పూర్తిగా దగ్ధమైంది. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది సకాలంలో ఘటనా స్థలానికి చేరుకొని మంటలను అదుపు చేశారు. ఈ ప్రమాదంలో ఎలాంటి ప్రాణ నష్టం జరగలేదని అగ్నిమాపక సిబ్బంది తెలిపారు. బాధిత కుటుంబాన్ని రాజకీయ నాయకులు మరియు అధికారులు తదితరులు పరామర్శించి ధైర్యం చెప్పారు. అగ్ని ప్రమాదానికి గురైన బాధిత కుటుంబాన్ని పై అధికారులు మరియు ప్రభుత్వం ఆదుకోవాలని కాలనీవాసులు విజ్ఞప్తి చేశారు.

## మొక్కజొన్న కొనుగోళ్లపై వ్యవసాయ శాఖ మంత్రి కి ఫోన్ చేసిన స్థానిక ఎమ్మెల్యే

– వెంటనే స్పందించిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు



మేకార్తి దినపత్రిక,

నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గం లో మొక్కజొన్న పంటను అత్యధికంగా సాగు చేసినట్లు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అంతటి రజిత మల్లేష్ తెలిపారు. తొందరలోనే మార్కెట్ యార్డులో మార్పు ఫైడ్ ద్వారా మొక్కజొన్న కొనుగోలు చేయడం జరుగుతుందని ఈ నేపథ్యంలో శుక్రవారం ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ క్యాంపు కార్యాలయం నుంచి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఫోన్ మాట్లాడుతూ మొక్కజొన్న పంటను కొనుగోలు చేసేందుకు సంబంధిత అధికారులకు ఆదేశాలు ఇవ్వాలని ఆయన కోరారు. ఆ క్షణమే ఎమ్మెల్యే ఫోన్ కాల్ సంబంధిత ఉమ్మడి జిల్లా అధికారికి ఆదేశించడంతో ఈరోజు సాయంత్రం నాలుగు గంటలకు మార్కెట్ యార్డులో మొక్కజొన్న పంట కొనుగోలు ప్రక్రియను అధికారికంగా ప్రారంభిస్తున్నామని ఎమ్మెల్యే తెలిపారు. రైతులకు ఇబ్బందులు కలగకుండా మంత్రి దృష్టికి తీసుకువెళ్లిన వెంటనే మంత్రి తుమ్మల నాగేశ్వరరావు స్పందించినందుకు ఎమ్మెల్యే ఆయనకు ధన్యవాదాలు తెలిపారు.

# ఆదివాసి వఖీల్ కు అరుదైన గౌరవం

– దమ్మపేట బార్ కోశాధికారిగా తామా బాలరాజు.
– ప్రత్యేక అభినందనలు తెలిపిన ఆదివాసి సంక్షేమ పరిషత్ రాష్ట్ర కోశాధికారి కొర్సా వెంకటేష్ దొర.
– ఉన్నత స్థాయిలను ఆవరోదించాలని కోరుతున్న ఆదివాసీ సంఘాలు.
– పేరుపేరునా ధన్యవాదాలు తెలుపుతున్న తామా బాలరాజు



మేకార్తి దినపత్రిక
భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో దమ్మపేట మండల కేంద్రంలో ఉన్న జూనియర్ సివిల్ కోర్ట్ జడ్జ్ కం జుడిషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ కోర్టు నందు మొట్టమొదటిసారి బార్ అసోసియేషన్ ఎన్నికలు నిర్వహించారు, బార్ ఎన్నికల్లో భారీ మెజారిటీతో అధిష్టానం సాధించిన గొంది మురళీ మోహన్ కృష్ణ ప్రత్యేక విశిష్టతతో తామ బాలరాజు కు బార్ అసోసియేషన్ కోశాధికారిగా బాధ్యతలు అప్పజెప్పారు తదుపరి గౌరవప్రదంగా బార్ సభ్యులను కూడా ఎన్నుకోబడ్డారు, ఎన్నుకోబడ్డ వారు సభ్యులలో తన చిన్ననాటి పూర్వకాలంలో ఏర్పడిన కష్టాలను సైతం లెక్కచేయకుండా వకీల్ కావాలని లక్ష్యంతో పట్టుదలతో సాధించి సమాజంలో అనేక చిక్కుముడి లేని ప్రశ్నలు కూడా విడదీసి విజయం సాధించిన ఘనత తామ బాలరాజు కు మాత్రమే ఉన్నది, నేడు ఏకంగా బాలరాజును బార్ కోశాధికారి గా ఎన్నుకోవడం సంతోషకరంగా ఉందని ఆనందం వ్యక్తం చేశారు, ఈ సందర్భంగా తన చిన్ననాటి కష్టకాలం నుంచి పడ్డ కష్టాలను అంచలంచలుగా వివరించారు, నేడు ఈ స్థాయిలో ఉండటానికి కారణం తన ఆదివాసి సోదరులేనని వారికి నేను ఎప్పుడూ రుణపడి ఉంటానని తెలిపారు ఆదివాసి సంక్షేమ పరిషత్ రాష్ట్ర కోశాధికారి కొర్సా మాట్లాడుతూ తన జాతిలో తామా బాలరాజు నేడు బార్ అసోసియేషన్ సభ్యుడుగా ఉండటం తనకి సంతోషంగా ఉందని, ఇంతటి కష్ట పరిణామాలు ఎదురైనప్పటికీ తన సహాయ సహకారాలు తన తరుపున ఎప్పటికీ ఉంటాయని, మరింత ప్రోత్సహించారు, బాలరాజు మరింత ఉన్న స్థాయికి ఎదగడం కావాలని, బార్ అసోసియేషన్ సభ్యుడుగా ఎన్నుకోవడం తనకి ఎంతో ఆనందంగా ఉందని, మరింత ఉన్నత శిఖరాలను ఎదుర్కొని, ఉన్నత పదవులు ఆశించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను కొర్సా తెలియజేశారు,

# ఇల్లు కాలిన కుటుంబాలకు అండగా మేము సైతం ఫౌండేషన్

మేకార్తి దినపత్రిక



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట మండలం కొత్త నారవారి గూడెం గ్రామములో గత రెండు రోజుల క్రితం ప్రమాదవశాత్తు రెండు గిరిజన కుటుంబాలకు చెందిన ఇల్లు ప్రమాదపు శాస్తూ పూర్తిగా దగ్ధం అవ్వడం జరిగినది,విషయం తెలుసుకున్న మేము సైతం ఫౌండేషన్ వారు దాతల ద్వారా అందినటువంటి బియ్యం,కూరగాయలు,బట్టలు, దుప్పట్లు,ఆర్థిక సహాయం(డబ్బులు)సహాయాన్ని నారవారి గూడెం లో బాధిత కుటుంబాల దగ్గర కు వెళ్లి అందించడం జరిగింది,ఇ కార్యక్రమంలోఫౌండేషన్ ఛైర్మెన్ తంబళ్ల రవి,వైస్ ఛైర్మెన్ ఎస్ కే జాన్ బి ,యట్లా శివ, మంగరావు,రావుల నాగు,రావుల ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ పట్టాభిరామ, శ్రీ పంచముఖ ఆంజనేయస్వామి దేవాలయంలో అంగరంగ వైభవంగా రాములోరి కళ్యాణం

మేకార్తి దినపత్రిక
కరీంనగర్ నగరపాలక సంస్థ 8వ డివిజన్ అలుగునూర్ పరిధిలోని శ్రీ వెంకటేశ్వర కాలనీలో గల శ్రీ పట్టాభిరామ , శ్రీ పంచముఖ ఆంజనేయస్వామి దేవాలయంలో శుక్రవారం రోజున శ్రీరామనవమి సందర్భంగా శ్రీ సీతారామ కళ్యాణ మహోత్సవ వేడుక లుఅంగరంగ వైభవంగా నిర్వహించారు. వేద పండితులు తిరునగిరి వెంకటాద్రి స్వామి, తిరునగిరి హర్షవర్ధన్ స్వామి ల వేదమంత్రోత్సవాల తో శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవ వేడుక కన్నుల పండుగ గా కొనసాగింది. ఈ సందర్భంగా వేద పండితులు తిరునగరి వెంకటాద్రి స్వామి మాట్లాడుతూ ధర్మరక్షణలో, ఆదర్శ పరిపాలనకు నిదర్శనం మన శ్రీరామచంద్రుడన్నారు. ధర్మాన్ని కాపాడేందుకు జీవితాన్ని త్యాగం చేసిన మహోన్నత ప్రజా పాలకుడు శ్రీ రామచంద్ర ప్రభువేనన్నారు. హిందూ బంధువులందరూ రాముడి అడుగుజాడల్లో నడుస్తూ , ధర్మబద్ధంగా జీవిస్తూ, ఐక్యంగా ముందు కొనసాగాలన్నారు. ఆర్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ఏప్రిల్ 18న తిమ్మాపూర్ మండలం రామకృష్ణ కాలనీ ( సుభాష్ నగర్ ) లో నిర్వహిస్తున్న హిందు సమ్మేళనం ను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. హిందూ ఐక్యతనే హిందూ సమాజానికి పెద్ద బలం లాంటిదన్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ కళ్యాణ మహోత్సవానికి అశేష సంఖ్యలో తరలివచ్చిన భక్తులకుతీర్థ, ప్రసాదము, అన్న ప్రసాద వితరణ చేపట్టారు . కళ్యాణ మహోత్సవ వేడుకల్లో పాల్గొన్న డివిజన్ కార్పొరేటర్ కాల్వ మల్లేశం, మహాత్మా నగర్ సర్పంచ్ పొన్నాల సంపత్, మాజీ ఎంపీపీ కుంట రాజేందర్ లను దేవాలయ కమిటీ సన్మానించింది. ఈ కార్యక్రమంలో శ్రీ పంచముఖ హనుమాన్ దేవాలయ ధర్మకర్తల సేవాసమితి అధ్యక్షులు చిందం నరసయ్య, గడప శేఖర్, సల్ల రాజయ్య, మల్లేశం, సిరిపురం శ్రీనివాస్, చిందం ముత్యం , ఐతం వెంకన్న, శంకర శర్మ , బూట్ల కర్ణాకర్ , రాజేందర్, సుధాకర్ రెడ్డి, రాజిరెడ్డి, కుమార్, మొగిలి , మధు, మహేందర్, మృత్యుంజయం , భరత్, చిందం అంజి, కొత్తూరి శ్రీనివాస్ , సాయి, అక్షయ్ లతోపాటు మహిళా భక్తులు తదితరులు అశేష సంఖ్యలో పాల్గొన్నారు.



# చేపూర్ గ్రామ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా శ్రీరామనవమి ఉత్సవాలు

మేకార్తి దినపత్రిక





ఈరోజు ఆర్మూర్ మండలం చేపూర్ గ్రామంలో గల హనుమాన్ మందిరం వద్ద శ్రీ రామనవమి సందర్భంగా గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు, మీనుగు నాగరాజు ఆధ్వర్యంలో ఘనంగా శ్రీ సీతారాముల కళ్యాణం అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు, ఇట్టి శ్రీ సీతారాముల కళ్యాణం పూజా కార్యక్రమాలు గ్రామ పురోహితుడు, కిరణ్ కుమార్ జ్యోషి నిర్వహించారు. గ్రామ ప్రజలు భక్తులు, గ్రామ సర్పంచ్ సారంగి శాంతి కుమార్, ఉప సర్పంచ్ ప్రముఖ న్యాయవాది సింధూకర్ చరణ్, గ్రామ వార్డు సభ్యులు, గ్రామ అభివృద్ధి కమిటీ ప్రధాన కార్యదర్శి సురకంటి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు సూరినీడ దశరథ్, ముఖ్య సలహాదారుడు సొక్కం సంజీవ్, కోశాధికారి శ్రీనివాస్, సలహాదారుడు కంపదండి సాయన్న, సభ్యులు బట్టు సురేష్, పట్నం నడిపి లింగన్న, అగల్ దివిటీ పున్ని తదితరులు పాల్గొన్నారు. ఇట్టి కార్యక్రమాన్ని విజయవంతం చేసిన గ్రామ ప్రజలందరికీ గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు మీనుగు నాగరాజు వారి బృందం ప్రత్యేక ధన్యవాదాలు తెలియపరచడం జరిగింది.

# శ్రీ సీతారామచంద్ర స్వామి కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే రేవూరి

– ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి



మేకార్తి దినపత్రిక
శుక్రవారం పరకాల పట్టణంలోని శ్రీ కోదండ రామస్వామి ఆలయము , శ్రీ కుంకుమేశ్వర ఆలయము యందు మరియు నడికూడా మండలం వరి కోల్ గ్రామం యందు వైభవంగా నిర్వహించిన శ్రీ సీతారామచంద్ర స్వామి కళ్యాణ మహోత్సవంలో ముఖ్య అతిథిగా పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆలయ పూజారులు పూర్ణకుంభంతో ఘనంగా స్వాగతం పలికారు.అనంతరం పట్టువస్త్రాలు సమర్పించి, ప్రత్యేక పూజలను నిర్వహించారు.స్వామివారి కళ్యాణ మహోత్సవాన్ని వీక్షించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ శ్రీ సీతారామచంద్ర స్వామి ఆశీస్సులతో పరకాల నియోజకవర్గ ప్రజలు ఎల్లప్పుడూ సుఖసంతోషాలతో ఉండాలని కోరారు.అలాగే స్వామి వారి ఆశీస్సులతో ప్రతి కుటుంబంలో సుఖశాంతులు నెలకొనాలని, ప్రజలు ఆరోగ్యంతో, ఆనందంతో జీవించాలని ఆకాంక్షించారు.మహోత్సవాన్ని భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని ప్రజలకు పిలుపునిచ్చారు.

# తుమ్మనపల్లి హనుమాన్ ఆలయానికి నూతన కమిటీ ఎన్నిక

మేకార్తి దినపత్రిక



తుమ్మనపల్లి గ్రామంలోని హనుమాన్ దేవాలయానికి నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఆలయ అభివృద్ధి, నిర్వహణకు కృషి చేయాలనే లక్ష్యంతో సభ్యులను ఏకగ్రీవంగా ఎంపిక చేసినట్లు గ్రామ పెద్దలు తెలిపారు. కమిటీ వివరాలు ఇలా ఉన్నాయి: చైర్మన్‌గా బేతి తిరుపతి రెడ్డి, వైస్ చైర్మన్‌గా బొడ వినోద్ ఎన్నికయ్యారు. గౌరవ డైరెక్టర్లుగా మిడిదొడ్డి రాజు, మిడిదొడ్డి అమర్, మిడిదొడ్డి మల్లేష్, గొడిశాల భాస్కర్, గొడిశాల పరమేశ్, గొడిశాల శ్రీనివాస్, కస్పోజ్ ప్రభాకర్, నేలవేణి చంద్రమౌళి, గొపగొని వినయ్, ముప్పు స్వామి తదితరులను ఎంపిక చేశారు.
నూతన కమిటీ ఆలయ అభివృద్ధికి కృషి చేస్తామని, భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పిస్తామని పేర్కొన్నారు.

# కన్నుల పండుగగా శ్రీరామనవమి వేడుకలు



సీతారామ కళ్యాణం నిర్వహించి అన్నదానం ఏర్పాటు చేసిన రామ భక్తులు

మేకార్తి దినపత్రిక
దమ్మపేట మండల కేంద్రంలో సీతారామచంద్ర స్వామి వారి ఆలయాల్లో శ్రీరామనవమి వేడుకలు కనుల పండుగగా జరిగాయి. నిర్వాహకులు సీతారాముల కళ్యాణాన్ని ఘనంగా నిర్వహించారు. భక్తులు కుటుంబ సమేతంగా పెద్దలతో, పిల్లలతో కలిసి భక్తి శ్రద్ధలతో సీతారాముల వారి కళ్యాణాన్ని తిలకించారు. జై శ్రీరామ్, జై జై శ్రీరామ్, శ్రీ సీతారామచంద్ర స్వామివారికి జై అంటూ భక్తులు నినాదాలు చేశారు. దమ్మపేట గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద సర్పంచ్ పగడాల రమాదేవి రాంబాబు, పాలకవర్గ సభ్యులు, సిబ్బంది కలిసి భక్తులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు. రాజీవ్ గాంధీ సెంటర్ వర్తక వ్యాపార సంఘం ఆధ్వర్యంలో, వడ్ల బజార్ రామాలయం నందు నిర్వాహకులు సీతారాముల కళ్యాణ మహోత్సవం నిర్వహించి భక్తులకు పానకాలు, ప్రసాదాలు పంపిణీ చేశారు, ప్రధాన ఆలయం అర్బన్ కాలనీ శ్రీ కోదండ రామాలయం నందు, కాపుల బజార్ నందు ఏర్పాటు చేసిన అన్నదానంలో వందలాది భక్తులు పాల్గొన్నారు.

# కన్నుల పండగగా రాములోరి కళ్యాణం...

– హాజరైన సర్పంచ్ చంద్రశేఖర్ రెడ్డి,

మేకార్తి దినపత్రిక



కన్నుల పండగ రాములోరి కళ్యాణం అంగరంగ వైభవంగా రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలంలోని దమ్మన్నపేట గ్రామంలోని శ్రీ సీతారాముల స్వామి దేవాలయంలో సర్పంచ్ చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో కన్నుల పండగ నిర్వహించారు, ఈ కళ్యాణ మహోత్సవానికి దమ్మన్నపేట సర్పంచ్ చంద్రశేఖర్ శేఖర్ రెడ్డి తో పాటు గ్రామ పెద్దలు హాజరు అయినారు, ఈ కళ్యాణ మహోత్సవానికి గ్రామ ప్రజలు హాజరై కళ్యాణ మహోత్సవాన్ని వీక్షించారు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు, అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు తర్వాత అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు, ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు ప్రజలు పాల్గొన్నారు

# తొగర్రాయి గ్రామ రాములోరి సేవలో...సర్పంచ్, రాస రమ చేరాలులిఉప సర్పంచ్ భూసాని రాజు

మేకార్తి దినపత్రిక





దుగ్గొండి మండల కేంద్రంలోని తొగర్రాయి గ్రామంలో సీతారామ చంద్రస్వామి కళ్యాణ మహోత్సవం రామస్మరణతో వీక్షించాడానికి,గ్రామస్తులు అయ్యగారు నర్సింగ్ మల్లికార్జున హనుమాన్ భజన మండలి టీం బృందం అధ్యక్ష తనలో వేద మాంగల్య అంబురా పాటలతో నిర్వహించినారు. నూతన గ్రామ సర్పంచ్ రాస రమ చేరాలు ఉపసర్పంచ్ భూసాని రాజు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించినారు.ఈ సందర్భంగా సర్పంచ్ రమా మాట్లాడుతూ..ఈ సీతారామ కళ్యాణ కార్యక్రమం గ్రామస్తుల మధ్యలో రాముని సీత కళ్యాణం జరిపించడం చాలా సంతోషంగా ఉందని రాములవారి సేవలో అందరికీ ఈ భాగ్యం కలగడం అదృష్టంగా భావిస్తున్నామని అన్నారు. కార్యక్రమంలో తొగర్రాయి గ్రామ కార్యదర్శి వాణి నూతన పాలకవర్గం గ్రామ సిబ్బంది మహిళా సంఘాలు కుల సంఘాలు గ్రామ పెద్దలు యువకులు మేధావులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ సీతారామ కళ్యాణాన్ని విజయవంతం చేసినారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం పై అర్థరహిత ఆరోపణ

- వ్యవసాయానికి 14 గంటల కరెంటు సరఫరా చేస్తున్నాము
- కందూరి ఐలయ్య బీసీ జిల్లా అధ్యక్షులు

మేకార్తి దినపత్రిక
గురువారం కుకునూరు పల్లి మండల బిఆర్ఎస్ నాయకులు మేదిని పూర్ సబ్స్టేషన్ ముందు రైతులకు 12 గంటల కరెంటు ఇస్తున్నారని అర్ధ రహిత ఆరోపణలు చేశారు. కాంగ్రెస్ నాయకులు మేదిన్ పూర్ సబ్ స్టేషన్ ను సందర్శించి లా బుక్కు ను పరిశీలించడం జరిగింది కాంగ్రెస్ ఇస్తున్నటువంటి 14 గంటల కరెంటును రైతులకు ఇస్తున్నట్టు అలాగే అక్కడున్న రైతులు కూడా 14 గంటలు వ్యవసాయ విద్యుత్తు కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తున్నారని చెప్పడం జరిగింది. కందూరి ఐలయ్య మాట్లాడుతూ బిఆర్ఎస్ నాయకుల్లారా మీ పార్టీ ఉనికి కాపాడుకోవడానికి రైతుల కోసం తప్పుడు ప్రచారం చెస్తున్నారు రేపు బిఆర్ఎస్ నాయకుల్లారా కరెంటు విద్యుత్ స్తంభాల దగ్గరికి పోయి మీరన్నట్టు 12 గంటలకు కరెంటు ఇస్తున్నరు అంటున్నారు కదా 13 వ గంటకు విద్యుత్ స్తంభాలు ఎక్కి కరెంటు వైర్ ముట్టుకోండి అప్పుడు కరెంటు లేకపోతే కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవసాయ విద్యుత్తు పై విఫలమైందని ఒప్పుకుంటాము ఒకవేళ కరెంటు షాక్ కొట్టిపోతే నిజంగానే కాంగ్రెస్ ప్రభుత్వం 14 గంటలు వ్యవసాయ విద్యుత్తు ఇస్తుందని చెప్పి మీకు కన్ను తెరిచే విధంగా ఉంటుంది. మీకు ప్రతిరోజు ఫ్రెష్ లో సోషల్ మీడియాలో కనబడలని ఉంది కాబట్టి అర్ధహితం లేని ఆరోపణలు చేసి ప్రజలను తప్పుదోవ పట్టించే విధంగా చేయకండి మీరు సోషల్ మీడియాలో పేపర్లో కనబడాలంటే కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్నట్టు సంక్షేమ పథకాలకు ప్రజల్లోకి తీసుకెళ్లాలని రోజు కొక ప్రోగ్రాం పెట్టుకోండి ఫ్రీ బస్సు బస్టాండ్ బస్ స్టేషన్ లోకి పోయి అక్కడ మహిళలతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి సిద్ధిపేట జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు ఆంక్ష రెడ్డి ఫోటోలు పెట్టి పాలాభిషేకం చేయండి అప్పుడు పేపర్లో ఆరోజు వస్తారు. 2 రోజు సన్న బియ్యం ఇస్తున్నందుకు రేషన్ డీలర్ షాప్ ద వద్దకు పోయి అక్కడ ప్రజలతో పాల్గొని కాంగ్రెస్ ప్రభుత్వం సన్న బియ్యం ఇస్తుందని 3 వ రోజు రేషన్ కార్డులు మీరు పది సంవత్సరాల కాలంలో ఇవ్వని రేషన్ కార్డులు ఈ రెండున్నర సంవత్సరంలో ఇచ్చారని 3 వ రోజు రైతు భరోసా పై రైతుల తో 4 వ రోజు ఎవరికైతే ఈ రెండు లక్షలు రుణమాఫీ అయినదో వారితో 5 వ రోజు మొన్ననే అసెంబ్లీ బిల్ పాస్ చేశారు కదా తెలంగాణ రాష్ట్రంలో ప్రతి కుటుంబానికి ప్రమాదంగా ఎవరైనా చనిపోయిన చో వారి కుటుంబానికి 5 లక్షల బీమా వర్తింప చేసే బిల్ పెట్టారు కాబట్టి తెలంగాణ రాష్ట్ర ప్రజలతో



ఒకరోజు 6 వ రోజు తెలంగాణ రాష్ట్రంలో ఇందిరమ్మ ఇల్లు లేని గ్రామము లేరు ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల తో ఒకరోజు ఈ విధంగా రోజు పేపర్లో పడాలి అనుకుంటే మిమ్మల్ని ప్రజలు మర్చిపోవద్దు అనుకుంటే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఫోటో మా నాయకుడు నర్సారెడ్డి ది మా అంక్షరెడ్డి ఫోటో పెట్టి పాలాభిషేకం చేసుకుంటూ ఉండండి ప్రతిరోజు ఫోటోలో సోషల్ మీడియాలో రోజు హల్చల్ చేసుకోండి ఈ రెండున్నర కాంగ్రెస్ పాలనలో పేద కుటుంబాలకు ఇన్ని సంక్షేమ పథకాలు అందిస్తుంటే గత ప్రభుత్వ పది సంవత్సరాల పాలనలో దళిత ముఖ్యమంత్రిని మీ కేసీఆర్ చేయలేదు నిరుద్యోగ భృతి 3000 ఇస్తానని ఇవ్వని మీరు దళితులకు మూడు ఎకరాలు భూమి ఇస్తానని ఇవ్వని మీరు డబుల్ బెడ్ రూములు ఏ గ్రామానికి కూడా ఇవ్వని మీరు లక్ష రూపాయల రుణమాఫీ చేస్తామని సంపూర్ణంగా చేయలేకపోయారు. మీరు చెప్పుకుంటూ పోతే చాలా ఉన్నాయి బిఆర్ఎస్ 10 సంవత్సరాల పాలనలో ఇన్ని ఎగ్గొట్టారు మీరు మతి లేని మాటలు మాట్లాడి మీ బి ఆర్ ఎస్ పార్టీని పలచన చేసుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు కొనాయిపల్లి సర్పంచ్ రాములు వెంకటాపురం ఉప సర్పంచ్ బూరి కరుణాకర్ పెరక మహేష్ మండల యూత్ అధ్యక్షులు రాయవరం వెంకట్ గుర్రం ఎల్లం అనిల్ ఐలయ్య కుకునూరు పల్లె మాజీ ఎంపీటీసీ రేడ్డమైన రవీందర్, మార్కెట్ డేరెక్టర్ రవి ఇండ్ల కనకయ్య చిన్న కిష్టాపూర్ సంతోష్ రెడ్డి ప్రవీణ్ జయపాల్ రెడ్డి సుధాకర్ రెడ్డి మాత్ పల్లి రాజలింగం లింగము, మెదినీపూర్ అంజనేయులు, మంగోల్ ఎల్లు శ్రీనివాస్ రెడ్డి లగిశెట్టి మహేందర్ ఉప సర్పంచ్ రవి లాజిశెట్టి బాలరాజు లకుడారం కంకణాల మల్లేశం, మెరుగు కర్ణాకర్ బచ్చలి బాబు బచ్చలి శివ చిరవైన మహేష్, కందూరి మహేష్, తిప్పరం బ్రాహ్మాచారీ తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు నాణ్యమైన విద్యుత్ సరఫరా అందించాలి.

- లో ఓల్టేజ్ సమస్య పరిష్కారించాలి.
- మాజీ మార్కేట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్.

మేకార్తి దినపత్రిక
గజ్వేల్ మండలం లోని అహ్మదీపూర్ గ్రామంలో రైతులకు గృహ అవసరాలకు సంబంధించి నాణ్యమైన విద్యుత్ సరఫరా అందించాలని కోరుతూ మాజీ మార్కెట్ కమిటీ ఛైర్మన్ మాదాసు శ్రీనివాస్ నేతృత్వంలో అహ్మదీపూర్ విద్యుత్ సబ్ స్టేషన్ వద్ద రైతులతో కలిసి ఎలక్ట్రిసిటీ మండల అధికారికి వినతి పత్రాన్ని సమర్పించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత కొన్ని రోజులుగా లో వోల్టేజ్ ఉత్పన్నం కావడం వల్ల రైతులకు యాసంగి పంట సీజన్ కావడం బావుల వద్ద మోటార్లు, కాలిపోవడం జరుగుతుంది అన్నారు. అదేవిధంగా నిత్యం గృహ అవసరాల కు



వినియోగించే కరెంట్ వల్ల కూడా సమస్యలు ఏర్పడుతున్నాయని వివరించారు. వెంటనే లో ఓల్టేజ్ సమస్య పరిష్కారానికి అధికారులు కృషి చేయాలని విన్నవించారు. ఇటువంటి సమస్య మళ్ళీ ఉత్పన్నం అవుతే రైతులు మరియు ప్రజలతో కలిసి రోడ్డు మీద బైఠాయించారు. అదేవిధంగా గత ప్రభుత్వం హయాంలో విద్యుత్ స్తంభాలకు థర్డ్ వైర్ లాగటం జరిగిందని ఇంకా 30 స్తంభాలకు థర్డ్ వైర్ అవసరం ఉందని అది కూడా పూర్తి చేయాలని కోరుతూ వినతి పత్రాన్ని ఇవ్వడం జరిగింది. దీనివల్ల ఆన్ ఆఫ్ ఉండటం వల్ల పగలు లైట్లు వెలిగే సమస్య పోతుందని తెలిపారు. గత బీఆర్ఎస్ హయాంలో నాణ్యమైన విద్యుత్ ప్రజలకు అందివ్వడం జరిగింది అన్నారు. కేసీఆర్ ప్రభుత్వం వచ్చిన తర్వాత కరెంట్ ఎలా ఉన్నది ఇప్పుడు ఎలా ఉంటుంది అని ప్రశ్నించారు.కేసీఆర్ కష్టమే రైతులకు 24 గంటల నాణ్యమైన ఉచిత విద్యుత్ వచ్చిందన్నారు. ప్రజలకు,రైతులకు ఉపయోగపడే పనులు ప్రజలకు సంతృప్తిని ఇవ్వడం కోసం గత కేసీఆర్ సర్కారు పని చేస్తే నేడు నేడు మళ్ళీ కరెంట్ కష్టాలు రావడం జరుగుతుంది అన్నారు. ప్రణాళికాబద్ధంగా విద్యుత్ వాడటం తెలియకపోవడంతో ఇటువంటి సమస్యలు వస్తున్నాయని వెంటనే ప్రభుత్వం చొరవ చూపి పరిష్కరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ బ్యాగారి ప్రభాకర్, మాజీ రైతుబంధు సమితి అధ్యక్షుడు మద్ది రాజిరెడ్డి, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి రమేష్ గౌడ్, మాజీ కో అప్షన్ అహ్మద్, గ్రామ పార్టీ అధ్యక్షుడు నిజామోద్దీన్, ఉప సర్పంచ్ గోపాల్ రెడ్డి, వార్డు సభ్యులు సంపత్ రెడ్డి, కుర్మా రాములు, రాజు, కృముద్రి రాములు,మహిపాల్ రెడ్డి,వెంకట్ గౌడ్, రైతులు సాకలి శ్రీను, కిష్టారెడ్డి, రాములు గౌడ్, రాజిరెడ్డి, బాలయ్య, నరేష్, రమేష్, కార్నకర్ రెడ్డి, కొండల్ రెడ్డి సత్యపాల్,యాదయ్య, స్వామిరెడ్డి, అశోక్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# తీగుల్ లో వైభవంగ సీతారాముల కల్యాణ మహోత్సవం

మేకార్తి దినపత్రిక
జగదేవపూర్ మండలంలోని తీగుల్ గ్రామంలో శ్రీరామనవమి సందర్భంగా రామాలయం వద్ద పురోహితులు వేణుగోపాల శర్మ ఫణీంద్ర శర్మ ఆధ్వర్యంలో శ్రీ సీతారాముల కళ్యాణం మహోత్సవం అంగరంగ వైభవంగా వేద పండితుల మంత్రోచ్ఛారణల మధ్య ఘనంగా శ్రీ సీతారాముల కళ్యాణం ఘనంగా నిర్వహించారు ఈ కళ్యాణానికి వీక్షించేందుకు గ్రామ ప్రజలు అధికసంఖ్యలో పాల్గొన్నారు. ఉదయం ఎదుర్కొల్లు గ్రామ శివాలయం నుండి



ఊరేగింపు గా స్వామిని కోలాటాల ఆటలతో భజనలతో రామాలయం కు చేరుకొని అభిషేకాలు. అష్టోత్తర నామాలు తర్వత స్వామి వారి కళ్యాణం అంగరంగ వైభవంగా జరిగింది తీర్థ ప్రసాదములు, అనంతరం అన్నదాన వితరణ కార్యక్రమం ఏర్పాటు చేశారు



కార్యక్రమానికి సహకరించిన గ్రామస్తులకు ప్రజలకు ఆలయ నిర్వాహకులు భజన భక్తులు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో త్రిగుల రామమూర్తి శర్మ గోపీనాథ్ శర్మ, మురళీ శర్మ, నాగసితరం శర్మ,వేదవ్యాస్ శర్మ,కొండపోచమ్మ దేవాలయ చైర్మెన్ కప్పర అనుగీత హరిప్రసాద్ రావు మాజీ సర్పంచ్ కప్పర భాను ప్రకాశ్ రావు,గోటూరు మోహన రెడ్డి టేకులపల్లి నరసింహా రెడ్డి ,పెద్ది శ్రీనివాస్, కొన్యాల తిరుపతి రెడ్డి, బాల్ రెడ్డి , నేతి అనంతం నేతి శంకర్, గోతురి అంజి రెడ్డి, సంపత్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, కయ్యం కర్నాకరూ రెడ్డి, గోటూరు కమలాకర్ రెడ్డి, ఉద్దేమరు బాలరాజు అవుసుల మహేష్, గిరిధర్ రావు, సుర గౌరయ్య, గ్రామ పెద్దలు గ్రామ మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా రాములోరి కళ్యాణం

మేకార్తి దినపత్రిక
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలం రంగువారి గూడెం ఎస్టి గ్రామ పరిధిలోని కోదండ రామాలయంలో వేద సంకల్ప సేవా ట్రస్ట్, దానధర్మ చారిటబుల్ ట్రస్ట్ వారు రంగువారి గూడెం రామాలయంలో శుక్రవారం శ్రీరామనవమి వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. పరిసర ప్రాంతాలలోని ప్రజలు రామభక్తులు అధిక సంఖ్యలో పూజా కార్యక్రమాలలో పాల్గొని స్వామి వారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. వేద సంకల్ప సేవా ట్రస్ట్, దానధర్మ చారిటబుల్





ట్రస్ట్ ఆధ్వర్యంలో అందించిన రూ10 వేల ఆర్థిక సహాయంతో పూజా కార్యక్రమాలతో పాటు దంపతులకు నూతన వస్త్రాలు భక్తులకు తీర్థ ప్రసాదాలు పంతులుకి కూడా సంభావనను అందించినారు. సనాతన హిందూ ధర్మ పరిరక్షణకు ఉభయ తెలుగు రాష్ట్రాలలో 63 కు పైగా దేవస్థానాలకు శ్రీరామనవమి వేడుకలకు ఆర్థిక సహాయం అందించిన వేద సంకల్ప సేవా ట్రస్ట్, దానధర్మ చారిటబుల్ ట్రస్ట్ కు భక్తులు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపినారు. ఈ కార్యక్రమంలో దేవాలయ నిర్వాహకులు తాళ్ల దుర్గయ్య దానధర్మ చారిటబుల్ ట్రస్ట్ జిల్లా ఇన్చార్జ్ గిద్దా కొండయ్య, గ్రామ పెద్దలు, మహిళలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# రాముడు లోకానికి ఆదర్శం

- శ్రీరామనవమికి 25 కోట్ల లిఖిత రామ నామాలతో అభిషేకం
- భక్తిరత్న జాతీయ అవార్డు గ్రహీత రామకోటి రామరాజు

మేకార్తి దినపత్రిక
శ్రీరామనవమి పురస్కరించుకొని భక్తులు గ్రామ, గ్రామాన భక్తితో లిఖించిన 25 కోట్ల లిఖిత శ్రీరామ నామాలతో అద్దాల మందిరంలో కొలువైన శ్రీ సీతారాములకు శుక్రవారం నాడు ప్రత్యేకంగా అభిషేకించారు శ్రీరామకోటి భక్త సమాజం సంస్థ వ్యస్థాపక, అధ్యక్షులు, భక్తిరత్న జాతీయ అవార్డు గ్రహీత రామకోటి



రామరాజు. భజనలతో, కీర్తనలతో భగవంతుణ్ణి సేవించుకున్నారు. రామనామ స్మరణతో ప్రాంగణం మారుమ్రోగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ రామనామ స్మరణ చేస్తే ఆనందం లభిస్తుందన్నారు. ఆ నామంలో ఉన్న మంత్రశక్తి మనలో దుఃఖాల్ని సమూలంగా నాశనం చేసి ఆనందాన్ని ఇస్తుందన్నారు. భవభయజనితమైన అజ్ఞానాన్ని, అవిద్యని పోగొట్టి మోక్షాన్ని ఇవ్వడమే ఆనందం అన్నారు. దాన్ని ప్రసాదించే తారకబ్రహ్మస్వరూపుడు శ్రీరాముడే అని అన్నారు. రాముడు లోకానికి ఆదర్శం అన్నారు. రామకోటి వ్రాయని వారు ఎవరైనా ఉంటే శ్రీరామనవమి నుండి ప్రారంభించాలని కోరారు.

# శ్రీరాముడు చూపిన మార్గంలో నడవడం మనిషికి ఆదర్శప్రాయం....అనిల్ కుమార్ యాదవ్

మేకార్తి దినపత్రిక





సత్యం, ధర్మం, నీతి, న్యాయం కోసం పోరాడిన శ్రీరాముడి జీవితం ప్రతి మనిషికి ఆదర్శప్రాయం. ఆయన చూపిన మార్గంలో నడవడం ద్వారా సమాజంలో శాంతి, సౌభ్రాతృత్వం, న్యాయం నెలకొంటాయని శేరిలింగంపల్లి నియోజకవర్గం సీనియర్ కాంగ్రెస్ నాయకులు అనిల్ కుమార్ యాదవ్ పేర్కొన్నారు. శ్రీ రామ నవమి పర్వదినాన్ని పురస్కరించుకుని భక్తులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తు ఈ పవిత్రమైన రోజున మసీద్ బండ, శ్రీ రామ్ నగర్, లింగంపల్లి, మదీనాగూడ లోని బోయినపల్లి వినోద్ ఆధ్వర్యంలో పాటు పలు ఆలయాల్లో నిర్వహించిన శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవాల్లో పాల్గొన్నారు. శ్రీ రామ నవమి సందర్భంగా ప్రజలు పరస్పరం ప్రేమ, గౌరవంతో ఉండి కాంగ్రెస్ పార్టీ నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో సమాజ అభివృద్ధికి సహకరించాలని విజ్ఞప్తి చేస్తున్నాము అన్నారు. ఈ కార్యక్రమంలో అనిల్ కుమార్ యాదవ్ వెంట టీపీసీసీ కార్యదర్శి సామల్ కార్తీక్ డివిజన్ సెక్రటరీ ఎండి. అజామ్, ఐవైసీ డివిజన్ ప్రెసిడెంట్ కోడిచర్ల మహేందర్ నాగరాజ్ సాయిరాం , రిషి రాయ్, లావణ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవానికి కుటుంబ సమేతంగా హాజరు.... ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు




మేకార్తి దినపత్రిక

కూకట్‌పల్లి రామాలయంలో శ్రీ రామనవమి సందర్భంగా నిర్వహించిన శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవం అత్యంత వైభవంగా జరిగింది. ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు సతి సమేతంగా స్వామివారికి ముత్యాల తలంబ్రాలు మరియు పట్టువస్త్రాలు సమర్పించారు.కార్యక్రమంలో వారి కుమారుడు సందీప్ కుమార్తె శ్రీలత , మనవరాలు ఐరా అల్లుడు కోడలుసహా కుటుంబ సభ్యులతో ప్రత్యేక పూజల్లో పాల్గొని, శ్రీ సీతారాముల ఆశీస్సులు పొందారు. ఈ వేడుకకు భక్తులు భారీగా తరలివచ్చి, స్వామివారి దివ్య కల్యాణాన్ని వీక్షించారు. ఆలయ ప్రాంగణం అంతా భక్తులతో నిండిపోయి ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది.వేదమంత్రాల నాదం, మంగళవాయిద్యాల మధ్య జరిగిన ఈ కల్యాణ మహోత్సవం భక్తులను ఆకట్టుకుంది. హారతులు, పూజలతో కార్యక్రమం అంగరంగ వైభవంగా సాగింది.

PRINTED,PUBLISHED & OWNED BY MEKARTHI SRINIVAS, Printed at SUNDAY PRINTING PRESS, H.No. 3-4297, SARASWATHI COMPLEX,SVN COLONY GUNTUR,ANDHRA PRADESH-522006.& Published from H.No. 12-166, RAJIV NAGAR,MUSTABAD, RAJANNA SIRICILLA DISTRICT-505404 TELANAGNA,.
RNI No.TGTEL /25/A2356,Editor : MEKARTHI SRINIVAS, Cell: 9014726022.e-mail: MEKARTHI DINAPATRIKA@gmail.com